# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ ఆదివారం, 30 - మార్చి - 2025 సంపుటి : 16 సంచిక : 238 పేజీలు 09 వెల : 6/-


# పదేండ్లు నేనే ఉంటా

- కొందరికి కుర్చీ పోయిన దుఃఖం ఉండొచ్చు
- ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయి
- ముస్లింలకు ఎక్కువ అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్
- అంబేద్కర్‌ను అవమానించేలా అమిత్‌షా వ్యాఖ్యలు
- కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి
- మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు, ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'నాకు రాష్ట్రాన్ని పాలించే శక్తినిచ్చిందే కొడంగల్ ప్రజలు. నేను మీకు ఏం చేస్తానో.. ఏం చేయనో.. నా గురించి మీ కంటే ఎక్కువగా ఎవరికీ తెలియదు.. ఒక్క సంతకంతో కొడంగల్‌కు అన్నీ వస్తాయి.. మీరు వెళ్లి ఎవరినో అడగాల్సిన పని లేదు.. చిట్టీ రాసిస్తే.. నేను కొడంగల్‌కు వచ్చి అన్నీ పూర్తి చేయిస్తా..' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పదేండ్లు ముఖ్యమంత్రి కుర్చీ కొడంగల్‌కే ఉంటుందన్నారు. శనివారం వికారాబాద్ జిల్లాలోని తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో సీఎం పర్యటించారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, నారాయణపేట్ కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ నారాయణరెడ్డి సీఎంకు పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి శ్రీమహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి సీఎం చేరుకున్నారు. ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో బాజాభజంత్రీలతో సీఎంకు స్వాగతం పలికారు. 45వ వార్షిక బ్రహ్మోత్సవం సందర్భంగా స్వామివారికి రేవంత్‌రెడ్డి శేష వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి, వేద ఆశీర్వచనం ఇచ్చారు. అనంతరం కొడంగల్‌లోని రాఘవేంద్ర ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కొడంగల్ ప్రజలు తనకు గొప్ప అవకాశం ఇచ్చారని, రాష్ట్రాన్ని పరిపాలించే శక్తినిచ్చారన్నారు. కొందరికి వాళ్ల కుర్చీ పోయిందని దుఃఖం ఉండొచ్చు.. వాళ్లను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. అసెంబ్లీకి వస్తే వినాల్సి వస్తుందని, వింటే పడాల్సి వస్తుందని కేసీఆర్ రావడం లేదన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి తాను ఏం చేశానో.. చేస్తానో ఇక్కడి ప్రజలకు తెలుసునని అన్నారు. వక్ఫ్ బిల్లు అంశాన్ని అక్బరుద్దీన్ కంటే మొదటగా లేవనెత్తింది తానేనని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాటి నుంచి ఇప్పటివరకు ముస్లింలకు ఎక్కువ అవకాశాలు కల్పించిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కొడంగల్‌లో ముస్లింల అభివృద్ధికి ఎమ్మెల్యే నిధుల నుంచి 25 శాతం మంజూరు చేశామన్నారు ఒక్క సంతకంతో కొడంగల్‌కు ఏం కావాలన్నా చేసుకోవచ్చని.. ఎవరిపైనా ఆధారపడాల్సిన అవసరం లేదని అన్నారు. చిన్న చిట్టీ రాసిస్తే.. అన్ని పనులూ పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ గురునాథ్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, ఈఓ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్, వివిధ శాఖల అధికారులుతదితరులు

## శుభాకాంక్షలు



పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోజిలాషులకు "టైమ్స్ ఆఫ్ వార్త" ఉగాది శుభాకాంక్షలు

**సెలవు**

ఉగాది సందర్భంగా 'టైమ్స్ ఆఫ్ వార్త' కార్యాలయానికి సోమవారం సెలవు. మంగళవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం

ఎడిటర్ : మంఖాల దాసు

## 36 పరుగుల తేడాతో టైటాన్స్ గెలుపు

### రాణించిన సిరాజ్, సాయి సుదర్శన్



అహ్మదాబాద్ : ఐపీఎల్18లో గుజరాత్ టైటాన్స్ బోణీ కొట్టింది. తొలి మ్యాచ్‌లో పరాజయం నుంచి పుంజుకున్న గుజరాత్ టైటాన్స్ శనివారం అహ్మదాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్‌పై 36 పరుగుల తేడాతో విజయం సాధించింది. 197 పరుగుల ఛేదనలో ముంబయి ఇండియన్స్ చతికిల పడింది. రోహిత్ శర్మ (8), రియాన్ రికెల్టన్ (6) నిరాశపరచగా.. తిలక్ వర్మ (39, 36 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), సూర్యకుమార్ యాదవ్ (48, 28 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) మూడో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. కానీ రాబిన్ మింజ్ (3), హార్దిక్ పాండ్య (11, 17 బంతుల్లో 1 ఫోర్) విఫలం అయ్యారు. నమన్ ధిర్ (18 నాటౌట్), మిచెల్ శాంట్నర్ (18 నాటౌట్) ఆఖర్లో ధనాధన్‌తో నెట్‌రన్‌రేట్‌ను మెరుగుపర్చారు. ముంబయి ఇండియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 160 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 196 పరుగులు చేసింది. ఓపెనర్ సాయి సుదర్శన్ (63, 41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో మెరువగా.. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (38, 27 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్), జోశ్ బట్లర్ (39, 24 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు.

## ప్రజలకు గవర్నర్, సీఎం ఉగాది శుభాకాంక్షలు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర ప్రజలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నుంచి శ్రీ విశ్వావసునామ తెలుగు సంవత్సరం ప్రారంభం కానుంది. నూతన సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు శుభం కలగాలనీ, ధర్మబద్ధమైన కోరికలు నెరవేరాలని ఇరువురు ఆకాంక్షించారు. కొత్త ఏడాదిలో సమృద్ధిగా వానలు కురిసి, పాడి పంటలతో రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరియాలని సీఎం అభిప్రాయపడ్డారు. ఉగాది పండుగ రోజున రాష్ట్రంలో రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మెరుగైన అభివద్ధి సాధించి, సంక్షేమ పథకాల అమల్లో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు చాటిచెప్పేలా ప్రతిఒక్కరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేశారు.

## కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగబోనివ్వం

- కోర్టుకు వెళ్తారో... ఢిల్లీ వెళ్లి మోడీ కాళ్లు పట్టుకుంటారో మాకు సంబంధం లేదు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి అమలు చేయాల్సిందే
- బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రంపై కాంగ్రెస్, బీజేపీలు ఒత్తిడి తేవాలి
- గ్రామాల వారీగా కులాల వారీగా బీసీ జనాభా వివరాలు బయటపెట్టాలి
- కామారెడ్డి బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక

9లో..

## ఎన్‌కౌంటర్‌లో 17 మంది మావోయిస్టులు మృతి

### ఇది నక్సలిజంపై మరో దెబ్బ : అమిత్ షా




ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. వారిపై తూటాలతో వేట ఆగటం లేదు. భద్రతా దళాలు అడవులను జల్లెడ పట్టి.. మావోయిస్టులను మట్టుబెడుతున్నాయి. గత కొన్ని నెలలుగా ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అడవుల్లో తుపాకుల మోతలే వినబడుతున్నాయి. మావోయిస్టుల ప్రాబల్యమున్న ఈ రాష్ట్రంలో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్నాయి. భద్రతా బలగాలతో జరుగుతున్న ఎదురు కాల్పుల్లో పదుల సంఖ్యలో మావోయిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారు. దేశంలో 2026 నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్నదే తమ లక్ష్యమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లో వరుస ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవటం గమనార్హం. మావోయిస్టులకు పట్టున్న సుక్మా జిల్లాలోనూ తాజాగా భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో 17 మంది మావోయిస్టులు చనిపోయారు. నలుగురు జవాన్లకు స్వల్ప గాయాలయ్యాయి. భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం.

మిగతా 9లో..

## మయన్మార్‌లో భూవిలయంలో 1600 మృతులు

- కూలిన భవనాల శిథిలాల్లో నుంచి మరిన్ని మృతదేహాల వెలికితీత
- 3408 మంది గాయపడినట్లు సైనిక ప్రభుత్వం వెల్లడి
- ఇంకా జాడ తెలియని 30 మంది



**బ్యాంకాక్:** మయన్మార్‌లో 7.7 తీవ్రతతో సంభవించిన శక్తిమంతమైన భూకంపంలో మృతుల సంఖ్య శనివారం వెయ్యి దాటింది. దేశంలోని రెండవ పెద్ద నగరం మాండలే సమీపంలో భూకంపం సంభవించినప్పుడు కుప్పకూలిన పెక్కు భవనాల శిథిలాల్లో నుంచి మరిన్ని మృతదేహాలను వెలికితీశారు. 1600 మంది మృతి చెందారని, మరి 3408 మంది గాయపడ్డారని, మరి 30 మంది వ్యక్తుల జాడ ఇంకా తెలియరాలేదని దేశంలోని మిలిటరీ సారథ్యంలోని ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలియజేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చునని, 'సమగ్ర వివరాలను ఇప్పటికీ సేకరిస్తున్నాం' అని ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలిపింది. ఒకప్పుడు బర్మా అయిన మయన్మార్‌లో సుదీర్ఘ కాలంగా, రక్తపాతంతో కూడిన అంతర్యుద్ధం సాగుతోంది. ఆ యుద్ధం ఇప్పటికే భారీ ఎత్తున మానవతావాద సంక్షోభానికి దారి తీసింది. దేశవ్యాప్తంగా ప్రయాణం సంక్లిష్టంగా, ప్రమాదకరంగా మారుతోంది. దీనితో సహాయ కార్యక్రమాల నిర్వహణ కష్టంగా ఉన్నది. మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం ఉంది. భూకంపం శుక్రవారం మధ్యాహ్నం సంభవించింది. భూకంపం

మిగతా 9లో..

## రాష్ట్రంలో రాబందుల పాలన




- ప్రశ్నిస్తున్న గొంతులను నొక్కుతున్నారు
- రాజకీయ ప్రయోజనాలకే సైబర్ సెక్యూరిటీ
- రేవంత్ బ్రదర్స్‌పై సైబర్ పెట్రోలింగ్ చేయాలి
- బాధితుడు, నిందితుడులా రేవంత్‌రెడ్డి తీరు
- తప్పుచేసిన అధికారులను వదిలిపెట్టబోం
- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో రాబందుల పాలన కొనసాగుతున్నదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హోంశాఖను తన దగ్గర పెట్టుకొని వ్యవస్థలను ధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ప్రజల పక్షాన అటు అసెంబ్లీలో ఇటు ప్రజాక్షేత్రంలో పోరాడుతుంటే ఓర్వలేక దమనకాండకు దిగుతున్నారని విమర్శించారు. సోషల్

మిగతా 9లో..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం



### ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియు సురేఖ

వర్దన్నపేట,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

ప్రజలు తెలుగుదేశం పార్టీని తెలంగాణలో ఆదరిస్తున్నారని, రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం సంతరించుకోనుందని టీడీపీ వర్దన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ చాడ మరియు సురేఖ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించి 43 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చాడ మరియు సురేఖ ఆవిష్కరించారు. అనంతరం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చాడ మరియు సురేఖ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. మహిళలకు సమాన హక్కులతో పాటు ప్రజలను చైతన్యవంతులను చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ కే దక్కుతుందన్నారు. ప్రజాప్రతినిధులుగా, ఎమ్మెల్యే, ఎంపీలుగా, మంత్రులు గా పని చేసే అవకాశం తెలుగుదేశం ద్వారా లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వాణిజ్య విభాగం మాజీ అధ్యక్షులు సెల్ అధ్యక్షులు ఎలగందుల రవీందర్ గుప్తా, డివిజన్ అధ్యక్షులు కటకం కుమార్ స్వామి, వర్దన్నపేట మండల నాయకులు మునుకుంట్ల దేవేందర్, ఐనవోలు మండల నాయకులు అరూరి కుమారస్వామి, వర్ధన్నపేట మండల నాయకులు బంక సందీప్, చాడ కరుణాకర్, రమేష్, సృజిత్, ఏలియా, కంజర్ల బాబు, వేణు, ఎండి అఫ్జల్, కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త- బోనకల్



తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కటింగ్ చేసి మిఠాయి పంచారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని, పార్టీ ప్రారంభించిన 9 నెలల వ్యవధిలోనే కూడు,గూడు,గుడ్డ. అనే నినాదం తో అధికారం చేపట్టి జనతా వస్త్రాలు, 2రూపాయలు కిలో బియ్యం, పక్కా గృహాలు, మహిళలకు చట్ట సభల్లో రాజకీయ ప్రవేశం, ఆస్థిలో సగభాగం, లాంటి సంస్కరణలతో రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన ఏకైక పార్టీగా నిలిచిందని, సంక్షేమాలను ప్రజల కొరకు తీసుకొని వచ్చిన ఘనత ఎన్ టీ ఆర్ సొంతం అని సూర్య చంద్రులు ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని,కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భాగం రమేష్, మైనేని రవికుమార్,సాధినేని హనుమంతరావు, కరివేద పిచ్చయ్య, మరీదు బరకయ్య, తూము పురుషోత్తమరావు,వనమా హరిబాబు, మండిపూడి గోర్కే, కొమ్మినేని వెంకటేశ్వరరావు తుటిపల్లి శ్రీనివాసరావు తూటిపల్లి వెంకట్రావు, గుడారి వెంకయ్య ఏసు పోగు నాగేశ్వరరావు, బంధం అనిల్ వట్టికొండ నవీన్,తాళ్లూరి పిచ్చయ్య, యానమద్ది అదయ్య, మేడేపల్లి శ్రీనివాసరావు నంజలా వెంకటేశ్వర్లు, సంద్ర ప్రసాద్, జిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై అవగాహన

### పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



భారత ప్రధాని మోడీ యొక్క నినాదంతో ఒకే దేశం ఒకే ఎలక్షన్ పై అవగాహన సదస్సును మండల సీనియర్ నాయకులు మందపల్లి పాపారావు నివాసం వద్దమండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక సురేష్ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావుకు మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సత్కరించారు,ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరావు మాట్లాడుతూ దేశానికి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానం ఎంతో అవసరమని భారత దేశంలో 1951-52 నుండి 1967 వరకు రాష్ట్రాల శాసనసభలకు మరియు ప్రజాసభకు ఎన్నికలు ఒకేసారి జరిగాయని గుర్తు చేశారు, ప్రస్తుతం ఈ చక్రం చెడిపోయిన్నారు. ప్రతి సంవత్సరం కొన్నిసార్లు ఒక రాష్ట్రంలో సంవత్సరం లోపల కూడా వేర్వేరు సమయాల్లో ఎన్నికలు జరుగుతున్నాయనీ దీని ఫలితంగా భారీగా ప్రభుత్వ ఖర్చులు,భద్రతా దళాలు ఎన్నికలు నిమగ్నమైన ఎన్నికల అధికారులను వారి ప్రాథమిక విధుల నుండి చాలాకాలం పాటు మళ్లించటం మోడల్ ప్రవర్తన నియమాలను వర్తింపజేయడం వల్ల అభివృద్ధి పనులలో అంతరాయం మొదలైనవి సంభవిస్తున్నాయన్నారు. దేశ ప్రజల సొమ్మును పరిరక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వన్నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని అమలులోకి తేవాలని నిర్ణయించారని దీని వలన సమయం డబ్బు ఆదా అవుతుందన్నారు. భవిష్యత్తులో పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని నాయకులు కార్యకర్తలుకు పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా మండల అధ్యక్షురాలిగా ఎన్నికైన తాళ్లూరి మౌనిక సురేష్ ను జిల్లా అధ్యక్షులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మధిర కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు, మండల ఇన్చార్జ్ వేణుగోపాల్ రెడ్డి ,సీనియర్ నాయకుడు మందడపు సుబ్బారావు,రాష్ట్ర ఓబిసి నాయకులు దొంతు జ్వాలా,కిషన్ మోర్చా నాయకులు బోల్ల భిక్షపతి,జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖా సత్యనారాయణ,ఓబిసి మోర్చా నాయకులు రుద్ర గాని మాధవ్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి జంపాల రవి,ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు తాళ్లూరి సురేష్,యువ మోర్చా నాయకులు యార్లగడ్డ రాఘవ,మండల యువమోర్చా అధ్యక్షుడు కాలసాని పరశురాం,మండల నాయకులు బంధం నాగేశ్వరావు, బంధం వెంకటేశ్వర్లు, దొంతు రాధాకృష్ణ,డివిఎస్ రామారావు రమేశ్,వజ్రాల మల్లచారి,మామిళ్ళ కోటేశ్వరరావు, పెంట్యాల ప్రవీణు,ఇటికాల సైదేశ్వరావు పాల్గొన్నారు.

## అక్రమంగా కళేబాలకు తరలిస్తున్న గోవులు

### రక్షించిన బజరంగదళ్, ఏబీవీపీ, బీజేపీ యువ మోర్చా, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు







వర్దన్నపేట,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

అక్రమంగా కళేబాలకు తరలిస్తున్న గోవులను బజరంగదళ్, ఏబీవీపీ, బీజేపీ యువ మోర్చా, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు రక్షించారు. శనివారం జఫర్ ఘడ్ మండల కేంద్రం నుండి వర్ధన్నపేట పట్టణ కేంద్రం మీదుగా అక్రమంగా తరలిస్తున్న ఆవులు, ఎడ్లను రెండు టాటా ఏసీలలో తరలిస్తుండగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వాటిని అడ్డుకొని పోలీసు వారికి సమాచారం అందించి పోలీస్ స్టేషన్ లో అప్ప గించారు. ఒక్కొక్క టాటా ఏసీలో స్థాయికి మించి ఆరు వారు గోవులను కాళ్లు కట్టేసి, ఒకదానిపై ఒకటి పడేసి కొమ్ములు విరిచి తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ పశువులు నరకయాతన అనుభవిస్తున్న పట్టించుకోకుండా అక్రమంగా రవాణా చేస్తున్నారని దీనిపై ఎన్ని చట్టాలు తీసుకుని వచ్చిన ఎన్ని నిబంధనలు పెట్టినా గాని ఈ అక్రమ రవాణా ఆగడం లేదని నాయకులు వాపోయారు. దీనికి సంబంధించిన కేసును ఎఫ్ఐఆర్ చేసి పశువులను మల్లెపాక అనిల్ కు సంబంధించిన పాల డైరీలో వారు నూతనంగా ఏర్పాటు చేసిన బృందావన గోశాలకు తరలించారు. కానీ అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన గోషాలలో సరైన వసతులు పూర్తిస్థాయిలో లేని కారణం గా వాటిని సురక్షితమైన తొర్రూరులోని మరో గోశాలకు పంపించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, బోయినపల్లి దేవేందర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా బాధ్యులు రాజు, జిల్లా గోరక్ష ప్రముఖ నాగరాజు, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్, శ్రీశాంత్ బజరంగదళ్ శ్రీశాంత్, సాయికిరణ్, యువమోర్చా నాయకులు శ్రవణ్ కుమార్, పెండోట మహంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఎం ఆసుపత్రిని ప్రక్షాళన చేయండి

- తక్షణమే సమస్యలు పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు
- అడిషనల్ డి.ఎం.ఈ. పోస్ట్ ని భర్తీ చేయాలి
- పూర్తిస్థాయి సూపరింటిండెంట్‌ను నియమించాలి
- ఆక్సీజన్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి
- బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్



వరంగల్,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

పేదలకు అత్యంత ముఖ్యమైన ఎంజీఎం ఆస్పత్రిని యుద్ధ ప్రాతిపదికన ప్రక్షాళన చేయాలని, వెంటనే తగిన నిధులు కేటాయించి సమస్యల్ని పరిష్కరించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంజీఎంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద కు జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం కలెక్టర్ తో గంట రవికుమార్ మాట్లాడుతూ ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందన్నారు. ఆస్పత్రిలో సరిపడా బెడ్లు, వీల్‌చైర్లు, స్ట్రేచర్లు లేవని వాపోయారు. దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా, వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు. ఎంజీఎంకు ఇంచార్జ్ సూపరింటెండెంట్ తోనే కాలం వెల్లదీస్తున్నారని, దాంతో వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2డి, ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు. సిటీ%-%ఎంజోగ్రామ్, ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు. ఏఎంసీ, ఆర్సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు. ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరు ముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని, పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు. ఎంజీఎంలో వైద్య సేవలు అధ్వానంగా మారినా, పేదలు పడరానిపాట్లు పడుతున్నా జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలుగా చూస్తూ ఉన్నారని రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని మండిపడ్డారు. అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని, పైకప్పు నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో కొందరు ఇంటినుంచి తెచ్చుకుంటున్నారని వాపోయారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు గడువును పెంచాలి

### రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్ఎస్పి విజ్ఞప్తి




వర్దన్నపేట,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసం పథకానికి ఏప్రిల్ 5వ తేదీ చివరి గడువును మరో 15 రోజులు పొడిగించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాసం పథకానికి యువతీ, యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం ప్రకటించడంతో దరఖాస్తుదారులు కులం, ఆదాయం, నివాసం సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకున్నారని, దరఖాస్తుదారులకు మీసేవ కేంద్రాల నిర్వాహకులు చేస్తున్న నిర్లక్ష్యం కారణంగా సకాలంలో సర్టిఫికెట్లు అందించకుండా కాలయాపన చేయడంతో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకునే దరఖాస్తుదారులు ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పథకాన్ని ప్రకటించినప్పటి నుండి సంబంధించిన సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను మీ సేవ కేంద్రాలలో స్టేషనరీ సరిగా లేకపోవడంతో మీసేవ కేంద్రాల నిర్వహకులు దరఖాస్తుదారులకు సరైన సమాధానం చెప్పకుండా సంబంధిత తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లండి, తహసిల్దార్ కార్యాలయం వారు మీసేవ కేంద్రాలకు వెళ్ళండని ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ దరఖాస్తుదారులను ఇటు మీసేవ కేంద్రాల చుట్టూ అటు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారు తప్ప సకాలంలో దరఖాస్తు దారులకు సంబంధించిన సర్టిఫికెట్లు అందించడంలో మీసేవ కేంద్రాల నిర్వహకులు, తహసిల్దార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని అన్నారు. ప్రభుత్వం ఎవరి పేరున మీసేవ కేంద్రం కేటాయించిందో వారే మీసేవ కేంద్రంలో ఆపరేటర్ గా ఉండి ప్రజలకు సంబంధించిన సర్టిఫికెట్లు మీ సేవలో నమోదు చేయవలసి ఉండగా మీసేవ కేంద్రం పై సరైన అవగాహన లేని వారు మీ సేవ కేంద్రాలలో ఆపరేటర్ గా ఉండడం వలన ప్రజలు దరఖాస్తుదారులు అనేకమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయంపై జోక్యం చేసుకొని మీసేవ కేంద్రాల పై సరైన పర్యవేక్షణ చేసి మీసేవ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించిన సర్టిఫికెట్లు సకాలంలో అందే అవకాశం లేనందున రాష్ట్ర ప్రభుత్వం మానవీయకోణంతో రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు గడువు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## సెలవు దినాల్లో కూడా ఎల్ఆర్ఎస్ చెల్లింపులకై ప్రత్యేక కౌంటర్

### పురపాలక సంఘం కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్




వర్ధన్నపేట,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:

సెలవు దినాల్లో సైతం ఎల్ఆర్ఎస్ చెల్లింపుల కోసం పురపాలక సంఘంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు పురపాలక సంఘం కమిషనర్ ఇమ్మడి సుదీర్ కుమార్ తెలిపారు. శనివారం వర్ధన్నపేట పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ సుదీర్ కుమార్ మాట్లాడుతూ ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఆన్లైన్ పేమెంట్ చెల్లింపుకు సంబంధించి తేదీ30 నాడు ఉగాది పండగ, తేది 31 నాడు రంజాన్ పండుగ సెలవు దినములలో కూడా మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు కౌంటర్ లో ఆస్థి పన్నులు, నల్లా బిల్లులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తు పేమెంట్లు చెల్లించాలని కోరారు. ప్రజలు ఆస్తి పన్నులు, నల్ల పన్నులు, ట్రేడ్ లైసెన్స్, ఎల్ఆర్ఎస్ ఫీజులు సకాలంలో చెల్లించి వర్ధన్నపేట పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
30-03-2025


# రైతుల సంక్షేమానికి పాలకవర్గం కృషి : గుడిపాటి సైదులు

**రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**రైతులకు అందుబాటులో యూరియా, డీఏపీ**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లాప్రతినిధి

(పోత రాజు వెంకన్న)




తుంగతుర్తి పాలకవర్గం, రైతుల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణ లో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని, సెప్టెంబర్-24 నుంచి మార్చి-25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్ల 17 లక్షల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, రైతులకు రుణమాఫీ కింద రూ.5కోట్ల 30 లక్షలు మాఫీ చేయడం జరిగిందని, 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇప్పటివరకు 10వేల బస్తాల యూరియా అందజేయడం జరిగిందని, 596 బస్తాల యూరియా నిల్వ ఉన్నట్లు తెలిపారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎండీ.మజీద్, పెండెం యాదగిరి, కాకులారపు బిక్షం రెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# మంధర్నా ఇసుక క్వారీపై దుష్ప్రచారం తగదు ..

**బోధన్ సబ్ కలెక్టర్ కు రైతుల విజ్ఞప్తి..**

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



సాలూర మండలం మంధర్నా గ్రామ రైతులు, కూలీలు తమ గ్రామ శివారులో మంజీరా ఇసుక క్వారీ పై జరుగుతున్న ఆరోపణలపై స్పందించారు. శనివారం సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసి వాస్తవాలు వివరించారు. క్వారీ గ్రామ అభివృద్ధికి,నిరుపేద రైతు, కులీల ఉపాధికి ఎంతో ఉపయోగకరముగా ఉందని అన్నారు.మంజీర నదిలో ఇసుకను గతంలో మహారాష్ట్ర ప్రభుత్వం తమ ప్రాంతాల్లో ఇసుక లేకపోవడంతో తెలంగాణ ప్రాంతంలోకి వచ్చి తీసుకువెళ్ళిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర ఆదాయానికి గండికొట్టడం జరిగిందని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన తరువాత ఈ సంవత్సరం మంధర్న గ్రామ శివారులో అధికారికంగా ఇసుక క్వారీని ప్రారంభించారు.ఇటీవల కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఇసుక క్వారీపై అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. క్వారీ మూయించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు.వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు,గ్రామస్తులు ఉన్నారు.

# ఆశ్రయ సేవా సొసైటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల తహశీల్దార్ కార్యాలయం లో ఆశ్రయ సేవా సొసైటీ క్యాలెండర్ ను స్థానిక తహశీ ల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో పయనించ కుండా సేవా కార్యక్రమాల్లో పనిచేయండం చాలా గొప్ప విషయం అని, మండల పరిధితోపాటు,జిల్లా స్థాయి లో సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు, ముఖ్యంగా ప్రతి నెలా తలసేమియా చిన్నారుల కొరకు,ప్రభుత్వ హాస్పిటల్ లో ఉండే రోగులకు గర్భిణి స్త్రీల కోసం ఏర్పాటు చేసే రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేస్తున్నందుకు సంస్థ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.. ఇలా అనేక మందికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యకులు ఇరుగు నవీన్, సభ్యులు తగరం రమేష్, కుక్కల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమలుకై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన..





టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కిలారు సురేష్, గ్రామ మండల శాఖల ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీలు మొత్తం అమలు చేయాలంటూ శనివారం రావినూతల పంచాయతీ కార్యాలయం ఎదుట నాయకులు,కార్యకర్తలు తమ నిరసన తెలియజేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, నూతన రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు,ఆత్మీయ భరోసా,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు 2500 వంటి పథకాలకు నిజమైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు,పాక్షికంగా అమలు చేసిన రైతు రుణమాఫీ, రైతుబంధు వంటి పథకాలను అర్హత ఉన్న ప్రతి రైతుకి సంపూర్ణంగా అమలు చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.నిరసన దీక్ష అనంతరం రావినూతల గ్రామపంచాయతీలో 6 గారంటీల అమలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు.ఈ నిరసన దీక్ష కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్ ,రావినూతల శాఖ కార్యదర్శి కొంగర గోపి, పార్టీ సీనియర్ నాయకులు దొండపాటి వెంకటేశ్వర్లు, రావినూతల మాజీ ఎంపీటీసీ గండు సైదులు,పార్టీ సభ్యులు జొనెబోయిన గురవయ్య , ఎరగాని నాగరాజు, అజ్మీర గోపి, లావూరి హుస్సేన్, లావూరి వెంకటేశ్వర్లు, వంగ నాగేశ్వరరావు, వట్టికొండ రమేష్, మిరియాల నాగేశ్వరరావు, కొండ పూర్ణచంద్రరావు, తాళ్లూరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

**ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు**

వర్ధన్నపేట,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాధి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు. ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని, కష్టాలు, నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ, కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు నిండాలని అభిలాషించారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని, రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని ఎమ్మెల్యే నాగరాజు కోరుకున్నారు.

# ఢిల్లీలో పాపన్న మహారాజ్ నినాదం మారుమ్రోగాలి

**ఢిల్లీకి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలి**

**జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



దేశవ్యాప్తంగా ఉన్న గౌడులను ఒక తాటిపైకి తెచ్చి వారందరి నోట పాపన్న మహారాజ్ చరిత్రను ప్రచారం చేయించే బృహత్తరమైన బాధ్యత మనందరిదని తెలియజేయడం కోసమే ఈ "పాపన్న మహారాజ్ ఆత్మ బలిదాన దినోత్సవం"కార్యక్రమామని జై గౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షుడు రంగోల్ల మురళి గౌడ్ అన్నారు. ఢిల్లీలో ఏప్రిల్ రెండవ తేదీన కాన్స్టిట్యూషన్ క్లబ్ లో జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున గౌడ సోదరులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కామారెడ్డి పట్టణంలోని జై గౌడ ఉద్యమం కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.మనం నిత్యజీవితంలో ఎన్నో ఖర్చులు పెట్టి బర్త్డే లు, మ్యారేజ్ డేలు, ఫంక్షన్లో నిర్వహించుకుంటాం. ఖర్చుకు భయపడం. గౌడ జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి తెలియజేసిన సర్దార్ పాపన్న మహారాజ్ నినాదం ఢిల్లీలో మారుమరోగించడానికి ఖర్చుకు వెనకాడకుండా దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. చాలామంది పాపన్న గురించి మనకెందుకులే అని నిర్లక్ష్య వహించే వాళ్ళు కూడా ఉన్నారన్నారు. పాపన్న లేకుంటే గౌడ సమాజానికి గౌరవం లేదన్నారు. పాపన్న లేకుంటే భవిష్యత్తు లేదన్నారు. పాపన్న మహారాజ్ వారసులమని చెప్పేందుకు గర్వపడాలన్నారు. పాపన్న రక్తం గౌడులలో అనువణువునా ఉప్పొంగాలనీ కోరారు. దేశవ్యాప్తంగా ఉన్న గౌడులంతా జై పాపన్న మహారాజు అనే నినదిస్తుంటే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న గౌడ బిడ్డలు ఆనందంతో నృత్యం చెయ్యాలన్నారు. అటువంటి రోజు కోసం ఈరోజు నుండే మొదటి అడుగు ప్రారంభించలన్నారు. పాపన్న మహారాజ్ మరణించలేదని, దేశవ్యాప్తంగా ఉన్న గౌడుల గుండెల్లో సజీవంగా ఉండేలా చేసే ఈ ప్రయత్నానికి గౌడ బిడ్డలందరూ సహకరించి తండోపతండాలుగా కదిలి ఢిల్లీకి రావాలని జై గౌడ్ ఉద్యమం తరుపున పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమం ప్రధాన కార్యదర్శి అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్, నాయకులు ఇందూరి సిద్ధ గౌడ్ లు పాల్గొన్నారు.

# డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయాలి

**సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు**

హన్మకొండ,29మార్చి,టైమ్స్ ఆఫ్ వార్త:



డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయాలని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు. శనివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై, సంఘాల అంతర్గత సమస్యల పరిష్కారం పై, ప్రభుత్వ జివో 44 అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం హన్మకొండ డిసిఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజీవ రెడ్డిని చైర్మన్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిఓ నీరజ, హన్మకొండ డిసిఓ సంజీవ రెడ్డి, జనగాం డిసిఓ రాజేందర్ రెడ్డి, ములుగు డిసిఓ సర్దార్ సింగ్, సీఈఓ వజీర్ సుల్తాన్, జీఎం ఉష శ్రీ, డైరెక్టర్ జగన్ మోహన్ రావు, డిజిఎం అశోక్, మహబూబాద్ ఏఆర్ సయ్యద్ గౌస్, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# గాంధారిలో శ్రీజగదాంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి విరాళాలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీశ్రీ జగదాంబ మాత మరియు శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యుడు హెమ్ సింగ్, గుజ్జుల్ సర్పంచ్ ప్రేమ్ సింగ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు.. చిన్న గుజ్జుల్ తాండ కు చెందిన ఇండియన్ ఓవర్సిస్ బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ (రిటైర్డ్ )తన వంతు విరాళంగా రూ.25,021లు అందించారని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మోజిరామ్ నాయక్, సుభాష్, భావ్ సింగ్, పూజారి, మోహన్, సేవాలాల్ భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శాలివాహన సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని శాలివాహన సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం అధ్యక్షునిగా సంతోష్, ఉపాధ్యక్షుడిగా సంగయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజు, కోశాధికారిగా కిష్టయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఒలంపియాడ్, ఐఐటి పరీక్షలలో ఇన్స్‌స్పైర్ బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి




గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామంలో గల ఇన్స్ స్పైర్ బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు ఏకలవ్య ఒలంపియాడ్ ఐఐటి అకాడమిక్ ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయిహెఒలంపియాడ్ ,ఐఐటి పరీక్షలలో ఇన్స్ స్పైర్ బ్రిడ్జ్ స్కూల్ విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయి లో విజేతలుగా నిలిచారు. మారుమూల ప్రాంత విద్యార్థులు ఒలంపియాడ్, ఐఐటి పరీక్షలలో ప్రతిభ కనబరచడం మన ప్రాంతానికి గర్వాకరణమని ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఐ ఐ టి విజేతలకు రామకృష్ణ మఠ్ అధ్యక్షులు బోధమాయనంద జ్ఞాపికలను అందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్స్ వినయ్ , సాయికుమార్ లు పాల్గొన్నారు.

# పోతంగల్ కలాన్‌లో 31న కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండలంలోని పెద్ద పోతంగల్‌లో ఉగాది పురస్కరించుకొని సోమవారం రోజున కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడ కుస్తీ పోటీలకు మల్లాయోధులుఅధిక సంఖ్యలో పాల్గొని పోతంగల్ గ్రామంలో నిర్వహించే కుస్తీ పోటీలను విజయవంతం చేయాలనీ గ్రామస్థులు కోరారు

# నేడు ఎంఎల్ఏ రాక

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



ఎల్లారెడ్డి నియోజకవర్గం వర్గంలోని రామారెడ్డి మండల కేంద్రం నేడు ఎం. ఎల్. ఏ మదన్ మోహన్ వస్తున్నట్లు మహాదేవ్ పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు నగేష్ రావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు..ఉగాది సందర్భంగా రామారెడ్డి మండల కేంద్రం నికి మధ్యాహ్నం 12గంటలకు వస్తారని మండల కేంద్రం లో కాలబైరవ స్వామి దర్శించుకుంటారని తెలిపారు.అనంతరం సాయం త్రం 5 గంటలకు ఎల్లారెడ్డి మండల కేంద్రం గల ఉస్మానియా మస్జిద్ నందు ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్ని, మైనారిటీ ఫంక్షన్ హాల్ నందు విందు కార్యక్రమం లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమనికి ఎల్లారెడ్డి నియోజకవర్గం వర్గం లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయ్యాలనీ కోరారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
30-03-2025


# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

**టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి**

**జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి వినతి పత్రం**





టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను, జిల్లా పంచాయతీ అధికారి ని మర్యాదపూర్వకంగా కలిసి, అనంతరం పంచాయతీ కార్యదర్శుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నుండి గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా కన్వర్ట్ అయిన వారి ఎఫెక్ట్ డేట్ ఆఫ్ అపాయింట్మెంట్, అదేవిధంగా నాలుగు సంవత్సరాల నుండి సర్వీస్ యాడింగ్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ వీలైనంత తొందరగా ఎఫెక్ట్ డేట్ నిర్ణయించుటకు జిల్లా పంచాయతీ అధికారికి ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారన్నారు. అదేవిధంగా ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారి సైతం పూర్తిగా సహకరిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల రాష్ట్ర ఫోరం అసోసియేట్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు పూదరి నరేందర్, ప్రధాన కార్యదర్శి లకావత్ శ్రీనివాస్ నాయక్, అసోసియేట్ అధ్యక్షుడు గోళ్ళ శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుమన్, వరప్రసాద్ నాయక్, జాయింట్ కార్యదర్శి వంశీకృష్ణ, కార్యాలయ కార్యదర్శి వెంకటరమణ, ఈసీ సభ్యుడు మధు, జన్నారం మండల పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు విశ్వశ్రీ, కార్యదర్శి శ్రీకాంత్, కోటపల్లి మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు గవ్వల కళ్యాణ్ మాలిక్, సదయ్య, సాగర్, మల్లేష్ లు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమానికి సహాయం అందించిన బండి సదానందం యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని ఆంజనేయ స్వామి భక్తుడు గొట్టే రవీందర్, అతని భక్త బృందానికి అన్నదాన కార్యక్రమంలో భాగంగా అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం యాదవ్ శనివారం తన నివాసంలో 5100 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొట్టె రవీందర్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# అనాధనైనా నాకు న్యాయం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తల్లీదండ్రులను కోల్పోయిన అనాధగ మారిన నాకు నా ఆస్తిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన జటంగి లింగస్వామి, శంకరమ్మ దంపతుల ఏకైక కుమార్తె జటంగి శిరీష కోరారు. గురువారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ తన మూడేళ్ల వయస్సులోనే 2007లో తన తండ్రి జటంగి లింగస్వామి అనారోగ్యంతో మృతి చెందాడని, ఈ క్రమంలో తన మేనమామ అయినా జాజిరెడ్డిగూడెం మండలం అడివెంల గ్రామానికి చెందిన నోముల లింగయ్య తనను తన తల్లీ జటంగి శంకరమ్మను సంరక్షిస్తానని చెప్పి మా నాన్నకు సంబంధించిన వ్యవసాయ భూమిని అమ్మగా వచ్చిన రూ.2,37,000 తీసుకొని అడివెంలలో 4 ఎకరాల వ్యవసాయ భూమి, సూర్యాపేటలో 200 గజాల ఇంటిస్థలం కొనుగోలు చేశారని తెలిపారు. అనంతరం తన తల్లీ జటంగి శంకరమ్మ 2010లో అనారోగ్యంతో మృతి చెందిందని, దీంతో తనను నల్లగొండలోని అనాథశ్రమంలో చేర్పించాడని అన్నారు. అనాథశ్రమంలో ఉంటూనే తాను చదువుకున్నానని, ప్రస్తుతం తాను నర్సింగ్ కోర్సు చదువుతున్నానని తెలిపారు. తనకు మైనార్టీ తీరడంతో నాకు రావాల్సిన 4 ఎకరాల భూమి, 200 గజాల ఇంటి స్థలం ఇవ్వాలని తన మేనమామను కోరాగా తనను దుర్భాషలాడుతూ నీకు ఆస్తిలేదు, పాస్తి లేదు అని చెప్పి ఇంటి నుంచి వెళ్లగొట్టాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారులు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, జిల్లా కలెక్టర్ స్పందించి నాకు రావాల్సిన ఆస్తి వాటను తనకు ఇప్పించి ఈ అనాదను ఆదుకోవాలని కోరారు. ఈ సమావేశంలో నోముల వెంకన్న, పుష్పరాజ్, జటంగి వెంకన్న, జటంగి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో కాసిగూడెంలో ఇఫ్తార్ విందు

టైమ్స్ అఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



సంస్థాన్ నారాయణపురం మండలం కేంద్రంలో కేంద్రంలో జనగాం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక కాషిగూడెం లోని మజీద్ ఏ తఖ్వా మసీదులో రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్ష చేస్తున్న ముస్లింల కోసం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందుకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ నాయకులు సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉప వాస దీక్ష విడిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని అన్నారు. సర్వమత సారం ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ప్రభుత్వ పరంగా మొదటిసారిగా దావతే ఇఫ్తార్ ఏర్పాటు చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎదటి తిరుమలేష్,మండల నాయకులు బైకని సైదులు యాదవ్, తుర్క కాష కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్,గడ్డం అంజయ్య, మాజీ వార్డు సభ్యులు తండా యాదయ్య,బెల్లంకొండ నర్సింహ, మంచాల ఐలయ్య,ఏర్పుల సాయి,బొంగు బుచ్చయ్య,లోడే పక్కిరా,ముస్లీం మైనారిటీ నాయకులు చాంద్ సాబ్, నజీర్,కరీం సాబ్,అజీమ్,షరీఫ్,రహీమ్, సలీం మున్నా హైమత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తితో భావితరాలకు భవిష్యత్తు ఏర్పడుతుంది






టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

ఉపాధ్యాయ వృత్తి తో భావితరాలకు భవిష్యత్తు ఏర్పడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ అన్నారు. శనివారం చింతకాని మండలం కోదుమూరు గ్రామంలో గల ఫంక్షన్ హాల్ లో మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తూన్న వీరపనేని శ్రీనివాసరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా సన్మాన గ్రహీత వీరబ్రహ్మేంద్ర శ్రీనివాసరావును శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాభివృద్ధికి ఎంతో గౌరవం ఉంటుందన్నారు. విద్యాభివృద్ధి కోసం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయుడు నేర్పిన విద్యతోనే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయుడిగాను, మండల విద్యాశాఖ అధికారిగాను విధులు నిర్వహిస్తూ న్న వీరపనేని శ్రీనివాసరావు పనితీరు ఎందరికో ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ఉద్యోగమే పరమావధిగా భావించి విద్యాభివృద్ధి కోసం తోటి ఉపాధ్యాయులతో కలసి మండలంలో విద్యా వ్యవస్థకు మంచి పేరు సాధించే పెట్టారన్నారు. ఉపాధ్యాయ రంగంలో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఆయన విద్యారంగంలో ఎన్నో ఫలితాలు సాధించారన్నారు. ఆయన సేవలు మరుపురానివని కొనియాడారు. అంతకుముందు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వీరపనేని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, ఏ ఎం ఓ రవికుమార్, సి ఎం ఓ రాజశేఖర్, యూనియన్ నాయకులు చావా రవికుమార్, దేవరకొండ సైదులు, ఎలమద్ది వెంకటేశ్వరరావు దుర్గ భవాని మండల యూనియన్ సభ్యులు వివిధ కాంప్లెక్స్ ల ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, వీరపనేని బంధు,మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఆర్మీలో ఉద్యోగం సాధించిన జొర్రీ గల రక్షిత్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



సదాశివ నగర్ మండలం కల్వరాల గ్రామానికి చెందిన జొర్రిగల రక్షిత్ ఆర్మీలో ఉద్యోగం సాధించారు. గ్రామానికి చెందిన జొర్రీ గల రాజేశ్వర్ భాగ్యలక్ష్మిల కుమారుడు రక్షిత్ పట్టుదలతో చదివి దేశ రక్షణలో భాగమైన ఆర్మీ విభాగంలో ఉద్యోగం సాధించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్మీలో ఉద్యోగం సాధించిన రక్షిత్‌కు ఆయన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు .ఏప్రిల్ 22 న బెంగళూరులో రక్షిత్ విధుల్లోకి చేరనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులపై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి. ఈసమావేశంలోపాల్గొన్ననిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు , డీఎఫ్ ఓ వికాస్ మీనా , బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహ తో , ఇరిగేషన్ సీ ఈ శ్రీనివాస్ , రెవెన్యూ, ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులు.

# అంబేద్కర్ చౌరస్తాలో చలివేంద్రం ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ బి. శ్రీహరి రాజు మాట్లాడుతూ రోజురోజుకు ఎండ వేడిని ఎక్కువ అవుతున్న సందర్భంలో పాదాచారులు, వాహనాదారుల దప్పిక తీర్చేందుకు తమ వంతు బాధ్యతగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు, తదితరులున్నారు.

# కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి

**గాదె రాజు కొండూరు వికాస్ చిన్న కొండూరు బీజేపీ బూత్ అధ్యక్షులు**

టైమ్స్ ఆఫ్ వార్త చౌటుప్పల్ రిపోర్టర్ గజం శ్రవణ్ నేత



కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలనీ గాదె రాజు కొండూరు వికాస్ చిన్న కొండూరు బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వితంతువులకు, వికలాంగులకు పెన్షన్స్ లేవు.. 70 సంవత్సరములు వయసు పైబడిన వృద్ధులు ఎంతో మంది వున్నారని ప్రభుత్వం ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలని కోరారు. ఆరు నెలల క్రితం పెళ్లిళ్లు ఐన వారికి కల్యాణ లక్ష్మి రాలేదని, ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, మండల అధ్యక్షులు కైరం కొండా అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకుని మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్ దుర్కా కృష్ణా, మోర్చా కట్టాం కృష్ణ, కాయితీ ముత్యాలు, కనకచారి, సృజన్, సైదులు, వినయ్, యాదయ్య, శ్రీహరి, స్వామి, రవి, తదితరులు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త- చింతకాని



చింతకాని మండల కేంద్రంనందు సీఎంఆర్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. చింతకాని గ్రామానికి చెందిన బి రామరాజుకు రూ.20000లు రేపల్లెవాడ గ్రామానికి చెందిన మడుపల్లి భాస్కర్ రావు రూ.17,500ల చెక్కును చిన్నమండవ గ్రామానికి చెందిన ఆత్మకూరు అనీషా కు రూ.35 వేలు చెక్కునువందనం గ్రామానికి చెందిన ఎస్ శంకరయ్యకు 25 వేల రూపాయలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రావుఅందజేసినారు .ఈ కార్యక్రమంలోజిల్లా సీనియర్ ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మడుపల్లి భాస్కర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్కే పాషా, చింతకాని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ మజీద్, వందనం గ్రామ శాఖ అధ్యక్షులు పాశం సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు బండి పూర్ణచంద్ర రావు, గురక శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సీనియర్ నాయకులకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ ఖమ్మం కార్యాలయంలో జరిగిన 43 వసంతాల ఆవిర్భావ సభలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు జిల్లా పార్టీ తరపున ఘన సన్మానం చేయడం జరిగింది. చింతకాని మండలం నుండి చింతకాని మండలం నుండి సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు , పాతర్లపాడు గ్రామానికి చెందిన తేలుకుంట్ల శ్రీనివాసరావు, దాసరి లక్ష్మీ నరసయ్య లను శాలువాతో సత్కరించడం జరిగింది.

TIMES OF VARTHA (30-03-2025)MAD_times of varha main (13-2).qxd 3/30/2025 6:27 AM Page 5



# సింగరేణి చరిత్రలో ఆల్ టైం రికార్డ్

### ఒక్కరోజులో 3.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా

### అభినందనలు తెలిపిన సింగరేణి సిఎండి ఎన్ బలరామ్




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
సింగరేణి చరిత్రలో శుక్రవారం బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు నమోదయింది. మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేశారు. దీనిలో రైల్వే రేకులతో గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం సైతం మరో ఆల్ టైం రికార్డే. ఈ సందర్భంగా సింగరేణి సిఎండి ఎన్ బలరాం హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం సింగరేణి డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించి, తన అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ, వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు గట్టి పునాది వేయాలని సూచించారు. దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా మన రాష్ట్రంతో పాటు మనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామ న్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. శుక్రవారం అత్యధికంగా బొగ్గు రవాణా జరగడంలో సంస్థ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అన్ని గనులు, సిహెచ్పి ల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. కొత్తగూడెం నుంచి ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరా చేయడంపై ఆ ఏరియా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు పర్యావరణ అనుమతులు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని( వికే) ఓపెన్ కాస్ట్కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం సుభానీ, జీఎం(సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్వి రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎం లు పాల్గొన్నారు.

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

### జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో ఉప గణాంక అధికారిగా పని చేస్తూ, మార్చి 31న పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో అడ్లూరి రామకృష్ణమూర్తి దంపతులను ముఖ్య ప్రణాళిక అధికారి జి సత్యంతో కలిసి శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అడ్లూరి రామకృష్ణమూర్తి విధులలో నిబద్ధతతో సేవలు అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ముఖ్య ప్రణాళిక అధికారులు కృష్ణయ్య, రవీందర్, ప్రణాళిక శాఖ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సింగరేణి భూసంబంధిత సమస్యలపై సమగ్ర విచారణ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఒక నెల లోగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, సింగరేణి సంస్థ శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాల జనరల్ మేనేజర్లు శ్రీనివాస్, దేవేందర్, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజావాణి కార్యక్రమాన్ని మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని సింగరేణి పరిధిలోకి వచ్చే భూములకు సంబంధించి వచ్చే దరఖాస్తులపై రెవెన్యూ రికార్డులను సరి చూసి సింగరేణి సంస్థ అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి నిబంధనల ప్రకారం సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో భాగంగా జిల్లాలోని జైపూర్ మండలం గుత్తేదారుపల్లె గ్రామంలో భూములు, ఇండ్లు కోల్పోతున్న బాధితులకు నిబంధనల ప్రకారం అర్హులైన వారికి నష్టపరిహారం త్వరగా అందించే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ భూములకు సంబంధించి ఆక్రమణకు పాల్పడిన అనర్హులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించకుండా ఆక్రమణలను తొలగించాలని తెలిపారు. నష్టపరిహారం కొరకు తప్పుడు వివరాలతో వచ్చిన దరఖాస్తులపై తగు చర్యలు తీసుకోవాలని, సింగరేణి భూములు ఆక్రమణ గురైనట్లయితే సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి నివేదిక రూపొందించి, తద్వారా ఆక్రమణలు తొలగించే విధంగా సింగరేణి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ పరిధిలోకి వచ్చే భూములు, ఆస్తి పన్ను లను ఎలాంటి బకాయిలు లేకుండా పూర్తిగా చెల్లించాలని, సింగరేణి సంస్థ ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ నవనీత, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు సంతోష్, రెవెన్యూ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఇంటి పన్ను వసూలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామపంచాయతీలో ఇంటి పన్ను వసూలు ముమ్మరంగా జరుగుతున్నది .గ్రామ కార్యదర్శి బి . చిరంజీవి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటి పన్ను వసూలు కార్యక్రమాన్ని చేపట్టినారు. ఇంటి పన్ను యొక్క ఆవశ్యకతను గ్రామస్తులకు వివరించుతూ వసూలు చేయుచున్నారు.

# గురువు జన్మదినాన్ని ఘనంగా జరిపిన శిష్యులు




టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని
మండల పరిధిలోని నామవరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి అయిన వీరపనేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలను పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించి గురువు మీద ఉన్న భక్తిని చాటుకున్నారు.

# మణివర్మ కు సదరం సర్టిఫికెట్ అందించి ఆదుకోవాలి




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
జిల్లాలోని రామకృష్ణాపూర్ కనకదుర్గ కాలనీ కి చెందిన మానసిక వికలాంగుడైన బర్ల మణివర్మ కు స్లాట్ బుకింగ్ తో సంబంధం లేకుండా సదరన్ సర్టిఫికెట్ అందించి, అతనిని ఆదుకోవాలని మాదిగ హక్కుల దండోరా పట్టణ కన్వీనర్ కొలుగూరి విజయ్ కుమార్ కోరారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మణి వర్మ గత నాలుగు నెలల క్రితం చనిపోయాడని, వారిది అత్యంత పేద కుటుంబం అని, ముగ్గురు చిన్నపిల్లలు ఆ పేద కుటుంబంలో మణివర్మ పెద్దవాడు అని, వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవన్నారు. 2019లో మణివర్మ కు సదరన్ సర్టిఫికెట్ 100శాతం వైకల్యంతో ఐదు సంవత్సరాలకు రెన్యువల్ గా ఇచ్చారని, సర్టిఫికెట్ రెన్యువల్ కొరకు స్లాట్ బుక్ చేసుకుందామంటే బుకింగ్ ఓపెన్ అయిన క్షణాల్లోనే అవి అయిపోతున్నాయని, దాంతో వారు స్లాట్ బుకింగ్ చేసుకోలేకపోతున్నారని తెలిపారు. అనంతరం సదరన్ సర్టిఫికెట్ కొరకు మంచిర్యాలకు వెళ్ళగా, వైద్యులు మందులు వాడండి, రెండు నెలలు వాడితే బాబుకు తగ్గిపోతుందని సర్టిఫికెట్ ఇవ్వకుండా తిరిగి పంపించారన్నారు. దీంతో అతనికి వచ్చే పెన్షన్ ఆగిపోయిందని దీంతో వారికి ఎటువంటి ఆధారం లేకుండా పోయిందని తెలిపారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి సీతక్క, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి లు మానవత దృక్పథంతో మణివర్మ కు సాయం చేసి, స్లాట్ బుకింగ్ లేకుండానే సదరన్ సర్టిఫికెట్ అందించి, అతనికి పెన్షన్ అందించి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణివర్మ కుటుంబ సభ్యులు బర్ల శారద, లలిత లు పాల్గొన్నారు.

# బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చట్టరీత్యా నేరం

### మందమర్రి సీఐ కే శశిధర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మందమర్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవించాలంటే కార్యక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని పట్టణంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయ ఆవరణంలో మందమర్రి, కాసీపేట, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత వారం రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు కాబడిన 42 మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, మందమర్రి సర్కిల్ పరిధిలో గత కొంతకాలంగా డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వ్యక్తులను గుర్తించి, వారి పైన చట్టరీత్యా కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. కేసులు నమోదు చేయడమే కాకుండా అటువంటి వ్యక్తులలో మార్పులు తీసుకురావడం కోసం అవగాహన కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నామన్నారు. మద్యం తాగి వాహన నడిపితే డ్రైవర్ నియంత్రణ కోల్పోవచ్చునని, దీంతో ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం, గాయాల పాలయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇకమీదట సైతం ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగిస్తూ, ఇలాంటి వ్యక్తులు మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తూ, ఇంకా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారి పైన చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, కాసీపేట ఎస్ఐ వి ప్రవీణ్ కుమార్, పట్టణ అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్, ఏఎస్ఐ మజీద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలు సాధించేవరకు దశలవారీగా పోరాటం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-
పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేంతవరకు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ నాయకులు స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధన కమిటీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని పాత బస్టాండ్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ఒకరోజు రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సాధన కమిటీ నాయకులు మాట్లాడుతూ, పట్టణ మున్సిపాలిటీకి పాలక వర్గం లేక పట్టణంలో అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని పలు రాజకీయ, కుల, ప్రజా, యువజన సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సాధన కమిటీ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్కే న్యూటెక్ గనిని సందర్శించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో గల ఆర్కే న్యూటెక్ గనిని శనివారం తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా గని భూగర్భంలోకి వెళ్లి, పని ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రేణికుంట్ల ప్రవీణ్, సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో దొంగల బీభత్సం

### ఒకే రోజు రెండు ఇళ్లలో చోరీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-
జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో శనివారం దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకేరోజు రెండు ఇళ్లల్లో చోరీకి పాల్పడటంతో పాటు పరిసరాల్లో ఉన్న నాలుగు మోటర్ సైకిల్ లను సైతం దొంగలు దొంగలించుకు వెళ్లారు. బెల్లంపల్లి రూరల్ సీఐ సయ్యద్ అఫ్జలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం, బెల్లంపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కాల్ టెక్స్ ఏరియాకు చెందిన సానా శ్రావణ్ శుక్రవారం రాత్రి తన ఇంట్లో భార్య పిల్లలతో నిద్రిస్తూ ఉండగా, గుర్తు తెలియని దొంగలు అతని ఇంటి తలుపుకు ఉన్న గడియను పగులగొట్టి, ఇంట్లోకి ప్రవేశించి, ఇంట్లో ఉన్న బీరువాని పగులగొట్టి బీరువాలో ఉన్న 14 న్నర తులాల బంగారం, కిలో న్నర వెండి వస్తువులు, 20వేల రూపాయలు నగదును దొంగలించారు. అదేవిధంగా శ్రావణ్ ఇంటి పక్కన ఉన్న అత్తె సుధాకర్ ఇంటికి తాళం వేసి ఉండటం చూసి, తాళం పగులగొట్టి ఇంట్లో ఉన్న 5 తులాల బంగారం, 70 వేల రూపాయల నగదు, అదేవిధంగా చుట్టుపక్కల పరిసరాల్లో ఉన్న 4 మోటార్ సైకిల్ లను సైతం దొంగలు దొంగలించుకుని వెళ్లారు. ఈ మేరకు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
ఆదివారం,
30-03-2025


# ప్రసిద్ధ అష్టముఖి కొనేరులో భక్తుల పుణ్యస్నానాలు...

- శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు...
- గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయ ప్రాంగణం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం జానకంపేట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద శనివారం అమావాస్య సందర్భంగా పవిత్ర అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించడానికి వేలాదిగా భక్తులు పోటెత్తారు. ఉదయం 4గంటల నుండే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పుష్కరిణిలో స్నానాలు ఆచరించి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారి దర్శనానికి బారికేడ్లు ఏర్పాటు చేయగా భక్తులు క్యూ లైన్లో నిలబడి దర్శనాలు చేసుకొన్నారు.అష్టముఖి కోనేరు వద్ద భక్తుల సౌకర్యార్థం భద్రతా ఏర్పాట్లను ఆలయ సిబ్బంది,పోలీసులు, గ్రామస్థులు పర్యవేక్షించారు.ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో ఆలయ ప్రాంగణం,కోనేరు ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది.శనివారం అమావాస్య అరుదుగా వచ్చే సందర్భంగా అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరిస్తే సర్వపాపాలు తొలగుతాయని,శని దోషాలు హరింపబడతాయి అని భక్తుల ప్రగాఢ నమ్మకం.దీంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా మహారాష్ట్ర,కర్ణాటక తదితర ప్రాంతాల నుండి భక్తులు పుష్కరిణిలో స్నానం ఆచరించేందుకు విచ్చేశారు. భక్తులు "ఓం నమో నారాయనాయ" అనే అష్టాక్షరీ మంత్రాన్ని జపిస్తూ కోనేరు చుట్టూ ప్రదక్షిణాలు చేశారు.భక్తుల దర్శనార్థం బారికేడ్లను నిర్మించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఆలయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.సుమారు 20వేల పైచిలుకు భక్తులు అష్టముఖి కోనేరులో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం 5గంటల వరకు భక్తుల తాకిడి కొనసాగింది. ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు మహిళలు కుంకుమార్చనలు నిర్వహించారు. జిల్లా జడ్జి సునీత కుంచాల, బోధన్ కోర్టు జడ్జి సాయిశివ లు కొనేరులో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బోధన్ ఏసీపీ శ్రీనివాస్ రుద్రూర్ సిఐ కృష్ణ ,ఎస్ఐ వంశీ కృష్ణరెడ్డి ఆధ్వర్యంలో 50మంది పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.అ లాగే నిజామాబాదుకు చెందిన వ్యాపారులు ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సుమారు 8వేలమందికి అల్పాహారం, త్రాగునీటి వసతిని ఏర్పాటు చేశారు. భక్తుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ నాయకం రాములు,పలు ఆలయాల ఈఓలు, మాజీ ధర్మకర్త మండలి సభ్యులు, ఆలయంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## నిజాయితీని మీ గ్రామంలో ముందు నిరూపించుకో

### బల్మూరి వెంకట్ కు జాగృతి నాయకుడు అవంతి సవాల్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కాంగ్రెస్ పార్టీ నాయకులు బల్మూరి వెంకట్ నీ గ్రామంలో మొదట నిజాయితీ నిరూపించుకో మని తెలంగాణ జాగృతి జిల్లా నాయకుడు అవంతి రావు సవాల్ విసిరారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్యాల మండలం మానాల గ్రామంలో దళితులు, ఇతరుల భూములు లాక్కోలేదా అని ప్రశ్నించారు. ఎదిరిస్తే బస్సుల్లో ఎన్ ఎస్ యూ ఐ కార్యకర్తలను జగిత్యాల జిల్లా మల్యాల మండలం మానాల గ్రామంలో నీ చెంచాలను దింపింది వాస్తవం కాదా.. మానాల శివారులో మొన్నటికి మొన్న కట్టుకున్న నీ ఫామ్ హౌస్ వేదికగా రాజకీయాలు, సెటిల్మెంట్లు చేస్తుంది వాస్తవమా కాదా.. మా భూమి మాకివ్వండని రోడ్డెక్కితే తిరగబడితే పంచాయితీ తెంపాలని జగిత్యాల నుంచి జంపుడ్ ఎమ్మెల్యే తో మధ్యవర్తి ద్వారా బేరానికి వచ్చింది వాస్తవమా కాదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. అదే కబ్జా భూమిని ప్రభుత్వానికి దానం చేస్తానని ప్రగల్భాలు పలికింది నిజమా కాదా... దమ్ముంటే నీ సొమ్ముతో సంపాదించిన భూమి దానం చెయ్యి వెంకటి అని సూచనలు చేశారు. పేదోళ్ల పొట్టకొట్టి తీసుకున్న భూమి ఉత్తపుణ్యానికి ప్రభుత్వానికి ఇస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పులి జైపాల్, శ్యామల సాయి కృష్ణ, పంచ రెడ్డి మురళి, సరిత, హరీష్, సంపత్, ఆకాష్, సందీప్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా కోల్ వర్కర్ మహాసభలో పాల్గొన్న సింగరేణి ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జారండ్ రాష్ట్రంలో రాంచీ లో మార్చి 28 నుండి మార్చి 30 వరకు జరగనున్న 11వ ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) మహాసభలో సింగరేణి నుండి ప్రతినిధులు హాజరై, సింగరేణి సమస్యలను మహాసభలో ప్రవేశపెట్టారు. మార్చ్ 28, 29, 30న రోజుల పాటు జరగనున్న మహాసభలకు కోల్ ఇండియా అనుబంధ సంస్థలలో పనిచేస్తున్న సిఐటియు అనుబంధ సంఘాల ముఖ్య ప్రతినిధులతో పాటు సింగరేణి నుండి సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) నుండి 30 మంది వరకు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఐటియు సింగరేణి ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ మహాసభలలో బొగ్గు రంగంలో ప్రభుత్వ విధానాల వలన సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలు, బొగ్గు గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో పాటు లేబర్ కోడ్ల వలన బొగ్గు గని కార్మికులకు జరిగే నష్టాలు, కోల్ ఇండియా ఒప్పందాలు సింగరేణిలో అమలు, సింగరేణి బొగ్గు క్షేత్రాలు సింగరేణికే కేటాయింపులు చేయడం, కార్మికుల సొంతింటి పథకం, ఇటీవల సంభవిస్తున్న సాధారణ మరణాలకు సైతం బ్యాంక్ ఇన్సూరెన్స్ వర్తింపజేయడం, వంటి అనేక అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ మహాసభలకు హాజరైన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు, శ్రీరాంపూర్ ఏరియా నుండి గుల్ల బాలాజీ, అంబాల శ్రీనివాస్, వెంగళ శ్రీనివాస్, కస్తూరి చంద్రశేఖర్, మందమర్రి బ్రాంచ్ నుండి అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట స్వామి, అల్లి రాజేందర్, ముఖ్య నాయకులు కలరు.

## మార్వాడి యువ మంచ్ నిజామాబాద్ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




మార్వాడి యువ మంచ్ నిజామాబాద్ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటయింది. 2025-26 సెషన్ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా మాజీ అధ్యక్షుడు వినయ్ జీ సోని, మాజీ అధ్యక్షుడు జితేంద్ర జీ మలానీ పర్యవేక్షణలో నిర్వహించారు. ఇందులో కార్యవర్గ సభ్యుల ఏకగ్రీవ తీర్మానం మేరకు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో ఏడాది పదవీకాలం కోసం గాను మార్వాడి యువ మంచ్ నిజామాబాద్ శాఖ అధ్యక్షునిగా సందీప్ జీ సర్దా, ఉపాధ్యక్షునిగా డాక్టర్ అంకిత్ జీ అగర్వాల్, మంత్రిగా కృష్ణ జీ మాలు, ఉప మంత్రిగా రమేష్ జీ పాండే, కోశాధికారిగా సందీప్ జీ రతి, సంస్థాగత/ప్రచార మంత్రిగా కృష్ణ జీ ఉపాధ్యాయ్ నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల ఫీజులను తగ్గించాలి

- ఎగ్జామ్ ఫీజు గడువును పొడిగించాలి
- పీ డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్
- ప్రిన్సిపల్ ఛాంబర్ ముందు పీడీఎస్యు ఆధ్వర్యంలో ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజులను తగ్గించాలని పి డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఛాంబర్ ముందు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదివే గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో పరీక్షల ఫీజులు ఇష్టారీతిన పెంచడం సరైంది కాదని, ఎక్కువగా ఫీజులు నిర్ణయించడంతో కొంతమంది విద్యార్థులు అప్పులు చేసి కడుతున్నారని మరికొందరు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, ఒక్కొక్క బ్యాక్ లాగ్ సబ్జెక్టుకు 700 రూపాయలు తీసుకుంటున్నారని, రెగ్యులర్ పరీక్షల సెమిస్టర్ ఫీజులు 1400 నుంచి 1600 వరకు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.ఫీజుల విషయంలో కాకతీయ యూనిర్సిటీకి మన యూనివర్సిటీకి వ్యత్యాసం చాలా ఉందని,ఫీజుల నిర్ణయించే అధికారం గిరిరాజ్ కళాశాలకు ఉందని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధిక మొత్తంలో ఫీజుల వసూలు చేయడం సరైనది కాదని బ్యాక్ లాగ్, రెగ్యులర్ ఫీజులను వెంటనే తగ్గించాలని, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజుల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఎగ్జామ్ ఫీజు డేట్ పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, విజయ్, సురేష్, జీవన్, వివేక్, డానియల్, కాశిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ భారతి ఆధ్వర్యంలో ల్యాప్ టాప్‌లు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



సేవ భారతి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలు, గర్మిళ్ల పాఠశాల, శిశుమందిర్ పాఠశాలలకు కార్పొరేట్ సంస్థల సహకారంతో ఉచితంగా ల్యాప్ టాప్ లు అందజేశారు. ఈ సందర్భంగా సేవా భారతి ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నైపుణ్య శిక్షణకు ల్యాప్ టాప్ లను అందించడం జరిగిందని తెలిపారు. త్వరలో మరిన్ని ప్రభుత్వ పాఠ శాలకు ల్యాప్ టాప్ లను అందించి, విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత అన్ని పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటుకు ల్యాప్ టాప్ లు అందజేస్తావ న్నారు. ఈ కార్యక్రమంలో సేవా భారతి ప్రతినిధులు రఘునాథ్ వెరబెల్లి, చోలేటి హరీష్, కిషన్ శాస్త్రి, రజనీష్ జైన్, మల్రాజ్ ఆనంద్ రావు, రవి శేఖర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడొద్దు

### యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




విద్యార్థులు మత్తు పదార్థాలు, డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలని బెల్లంపల్లి డిగ్రీ, పిజి కళాశాల ప్రిన్సిపల్ కాంపల్లి శంకర్, యాంటీ డ్రగ్ కమిటీ ఇంచార్జ్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ లు సూచించారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో రూపొందించిన పోస్టర్లను శనివారం జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీ కళాశాల ఇంచార్జ్ డాక్టర్ బొంకూరి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వాడకం వలన ఆరోగ్యం, భవిష్యత్తు పాడవుతుందని తెలిపారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి మాట్లాడుతూ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు చేపట్టిన వివిధ కార్యక్రమాలను విద్యార్థులకు తెలియజేసి, వారి చేత యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారు రూపొందించిన కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారంగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని కాలేజ్ రోడ్డులో చేపట్టిన ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను త్వరితగతిన చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్యశాల భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజలకు మరింత వేగవంతమైన, సౌకర్యవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటులో భాగంగా నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవనం పాతది అయిందని, ఈ క్రమంలో నూతన భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## టీఎన్జీవో అనుబంధ సహకార సంఘం డైరీ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో శనివారం టీఎన్జీవో అనుబంధ సంస్థ సహకార సంఘం డైరీ ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల డిసిఓ బి మోహన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు ఏవిఆర్డి ప్రసాద్, కార్యదర్శి చంద్రకళ లు హాజరై, డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త -కూకట్ పల్లి



ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి.ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు. నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల, స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు..

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# బీజేపీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలను ఎండగడదాం

## తెలంగాణలో మతసామరస్యాన్ని కాపాడుకుందాం

## సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే. రమ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ మతోన్మాద రాజకీయాలను ఎండగట్టడంతోపాటు తెలంగాణలో మతసామరస్యాన్ని కాపాడుకుందామని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే. రమ పిలుపునిచ్చారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా జనరల్ బాడీ సమావేశం కోటగల్లిలో గల పద్మశాలి భవన్ లో జరిగింది. ముందుగా సుత్తి, కొడవలి జెండాను జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. రమ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మతం పేరుతో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఆదివాసీలపై, దళితులపై మైనారిటీలపై హింసాత్మక దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ దేశంలో పతనమవుతున్నదన్నారు. రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. శాసనసభ ఎన్నికల తర్వాత తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలు పెంచేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయన్నారు. మెజార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సైతం అవకాశవాద వైఖరితో ఉంటున్నదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కే. జీ. రామచందర్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ బిజెపి విభజన రాజకీయాల ప్రమాదాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విస్మరిస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలోని వామపక్ష పార్టీలు కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలను చైతన్యం చేయడానికి, మతసామరస్యాన్ని కాపాడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజాస్వామ్యం, పౌరహక్కులు, లౌకికత్వం, సామరస్యం, రాజ్యాంగ విలువల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తెలంగాణ గడ్డమీద మతోన్మాదానికి చోటు లేదని చాటి చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ పౌర సమాజం మీద ఉందన్నారు. ఆ వైపుగా ప్రజలను మరింత చైతన్యం చేస్తామన్నారు. ఇందులో భాగంగా నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శిగా వనమాల కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాద్ అర్బన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో నూతన జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నిజామాబాద్ అర్బన్ జిల్లా కార్యదర్శిగా వనమాల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎం. నరేందర్, బోధన్ డివిజన్ కార్యదర్శి డి. రాజేశ్వర్, నిజామాబాద్ డివిజన్ కార్యదర్శి ఎం. వెంకన్న, నగర కార్యదర్శి ఎం. సుధాకర్, జిల్లా నాయకులు కే. గంగాధర్, బి. మల్లేష్, ఏ. రవీందర్, సీ. హెచ్. సాయన్న, డి. కిషన్, బి. మురళి, వివిధ ప్రజాసంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఓ టీ జీతం ఇవ్వకుండానే వెట్టిచాకిరి చేయిస్తున్న పద్ధతిని మార్చాలి

- ఎస్ ఈ ని కలిసి వినతి పత్రం అందజేసిన ఆర్టిజన్లు
- విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత కొన్ని సంవత్సరాలుగా ఓవర్ టైం జీతం ఇవ్వకుండానే ఆర్టిజన్స్ తో వెట్టి చాకిరి చేస్తున్న పద్ధతిని మార్చాలని సిఐటియు నాయకులు అన్నారు. తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ ) ఆధ్వర్యంలో ఎస్ ఈ ని కలిసి ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ సర్కిల్ పరిధిలో ప్రతి సబ్ స్టేషన్ లో నలుగురు ఆపరేటర్లు ఒక వాచ్మెన్ ఉండాలి కానీ ఒక సబ్ స్టేషన్ లో ఇద్దరు లేదా ముగ్గురు విధులు నిర్వహిస్తున్నారని, అంతే కాకుండా ముగ్గురు పని చేస్తున్న చోట ఒకరిని తీసి వారికి ఇచ్చిన ఆర్డర్ సబ్స్టేషన్ కాకుండా వేరే సబ్ స్టేషన్ లో పనులు చేయిస్తున్నారన్నారు. కాబట్టి ఒక కార్మికుడు నెలకు 208 గంటలు మాత్రమే నిర్వహించాలనే నిబంధనలు ఉన్నాయన్నారు. కానీ నిజామాబాద్ సర్కిల్ పరిధిలో ఒక్కొక్క (ఆపరేటర్) ఆర్టిజన్ కార్మికులు 336 గంటలు వరకు విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఒక కార్మికుడు నెలకు 8రోజులు మాత్రమే నిర్వహించాలి. కానీ నిజామాబాద్ సర్కిల్ పరిధిలో ఒక్కొక్క (ఆపరేటర్) ఆర్టిజను కార్మికులు 13 నుంచి 15 రోజుల వరకు విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఈ సమస్యపై ఎస్ ఈ రవీందర్ ను కలిసి కనీసం నెలకు ఒక్కొక్క ఆపరేటర్లు పది రోజులు మాత్రమే డ్యూటీ చేయించే విధంగా చేయాలని చర్చలు జరుపుకున్నట్లు తెలిపారు. ఈ చర్చలో భాగంగా సానుకూలంగా స్పందించి వచ్చేనెల 10వ తారీఖు లోపు సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అంతేకాకుండా ఆర్టిజన్ కార్మికుల కమన్స్మెంట్ కంప్లేషన్ విషయంలో సానుకూలంగా స్పందించారని, సమస్యలన్నీటికి త్వరలోనే పరిష్కారం చేయిస్తానని కూడా మాట ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలువాల స్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ చంద్రారెడ్డి, కంపెనీ అధ్యక్షుడు ఆంజనేయులు, సెక్రటరీ బొల్లి వెంకట్ రాజు, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బుల్లెట్ ఆంజనేయులు, నిజాంబాద్ జిల్లా ఆర్టిజన్ నాయకులు గంగాధర్, జాదో, మురళి, యెన్నం థామస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని (చెక్కులు) అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నగరంలోని సుభాష్ నగర్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 130 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ధన్పాల్ మాట్లాడుతు తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత తన కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 130 మందికి రూ.32,36,500/ల చెక్కులు వచ్చాయన్నారు. ఎలాంటి పైరవీలు లేకుండా దరఖాస్తు చేసుకునే వారు నేరుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని పత్రాలు అందజేస్తే సాధ్యమైనంత వరకు ప్రభుత్వం నుంచి ముఖ్య మంత్రి సహాయనిధి సాయం అందేలా తన వంతు కృషి చేస్తానన్నారు. వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు ఏటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు. లబ్ధిదారులకు భారం కాకుండా చెక్కుల జారీ విషయంలో జాప్యం జరగకుండా అప్లై చేసుసుకున్న నెలలోపు వచ్చేల ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, అప్లై చేసుకున్న మొత్తంలో 50% విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న స్కూలుపై చర్యలు తీసుకోవాలి

## ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈఓ కు ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న నారాయణ స్కూలు యజమాన్యం పై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఇందూరు శాఖ ఆధ్వర్యంలో నాయకులు డీఈవోకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విభాగ్ కన్వీనర్ కైరి శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ వేసవికాలంలో ఒంటిపూట బడులు ఉన్నప్పటికీ ఒక నిజాం రాజు పరిపాలన లాగా నారాయణ పాఠశాలలో కొనసాగుతుందని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ అనారోగ్యం పాలు చేస్తూ ఆరోగ్య సమస్యలను తీసుకొస్తున్న నారాయణ స్కూల్ పైన వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఎందుకు పెడుతున్నావ్ అని ప్రశ్నిస్తే మాకు పర్మిషన్ ఉందని, జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి పర్మిషన్ ఇచ్చారని సమాధానం ఇస్తున్నారన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి వెంటనే నారాయణ స్కూల్ నీ సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ వైఖరి ఇలాగే కొనసాగితే నారాయణ హైస్కూల్ ని సీజ్ చేసి నిజామాబాద్ లో మళ్లీ నారాయణ స్కూల్ లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సోషల్ మీడియా కన్వీనర్ సునీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నరేందర్, కంటేశ్వర్ జోనల్ ఇంచార్జ్ దుర్గా దాస్, అభినవ్, తేజ, సుశాంత్, ఇంద్రసేన, వేణు, రంజిత్, రాకేష్, నవీన్, దినేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# సి పి సాయి చైతన్యను కలిసిన గడీల రాములు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్యను నిజామాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గడిల శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ గా నూతనంగా విధుల్లో చేరిన ఆయనకు సిపి కార్యాలయంలో కలిశారు. అదేవిధంగా ముందస్తుగా ఉగాది తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేసే అభినందించారు.

# మాక్లూర్ సొసైటీలో 86 వ మహాజన సభ..



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కేంద్రములో గల సొసైటీలో శనివారం విండో అధ్యక్షులు బూరోళ్ల అశోక్ అధ్యక్షతన, సింగిల్ విండో 86 వ మహజన సభను నిర్వహించారు. ముందుగా కార్యదర్శి ప్రభాకర్ జమా ఖర్చుల లెక్కల వివరాలను సంఘ సభ్యులకు, రైతులకు చదివి వినిపించారు. ఈ సమావేశంలో పలువురు రైతులు పలు సమస్యలను సభలో లేవనెత్తారు. మండలంలోని బొంకన్ పల్లి గ్రామంలో , గోడౌన్ నిర్మించగపోగా, 35 లక్షలు నిర్మించినట్లు దొంగ బిల్లులు లేపారని, ఇవి వారి దగ్గం నుండి రికవరీ చేసి గోడౌన్ నిర్మించాలని సంఘసభ్యులు డిమాండ్ చేశారు. గత 10 సంత్సరాల నుండి సొసైటీలోని సోమ్ము పాలకులు దోసుకు తిన్నారని, వారివద్దనుండి అసోమ్మును రికవరీ చేయాలని సభాముకంగా డిమాండ్ చేశారు. దీనికి స్పందించిన సొసైటీ అధ్యక్షులు, మాజి అధ్యక్షులు ఈ విషయాన్ని తీర్మానించి పైనధికారులు పంపితే రికవరీ చేస్తారని తెలుపారు. ప్రతి మహాజన సభలో ఇదే విదంగా చెప్పి రికవరీ చేయలేకపోతున్నారని ఈ సమస్యను ఇప్పుడే పరిష్కరించాలని, సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చెర్మెన్ అశోక్ తోపాటు వైస్ ఛైర్మెన్ శేఖర్, డైరెక్టర్లు, డిసిఓ ఆఫీస్ సెక్రెట్రి పద్మ, మాక్లూర్ సొసైటీ ప్రవీణ్,జిల్లాపరిషద్ మాజీ ఛైర్మెన్ దాదన్నగారి విఠల్ రావు, సొసైటీ మాజీఛైర్మెన్ లు బాస్కర్ రావు, దయాకర్ రావు సభ్యులు, , సంఘ సభ్యులు,రైతులు , పాల్గొన్నారు



# రాజ్యాధికారాన్ని సాధిద్దాం.. ప్రజలను విముక్తి చేద్దాం

## ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రాష్ట్రంలో సమస్త సబ్బండ వర్గాలైన 90% బీసీ, ఎస్సీ ఎస్టీ, బలగాన్ని పూలే, అంబేద్కర్, కాన్షిరాం మార్గంలో బలంగా నడిపించడంతోపాటు వారిని స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయాల సాధన కోసం రాజ్యాధికారాన్ని సాధించి ప్రజలకు విముక్తిని కల్పిద్దామని ధర్మసమాజ్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో జిల్లా బీసీ నాయకులు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఈ నెల 31న హైదరాబాద్ లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బీసీ, ఎస్సి, ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేఏసీ నుతన వేదిక ఆవిర్భావం ఉంటుందని జిల్లా బీసీ నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ తెలంగాణలో సమస్త సబ్బండ వర్గాలైన 90% బీసీ, ఎస్సి, ఎస్టీ బలగాన్ని పూలే, అంబేద్కర్, కాన్షీరాం దారిలో బలంగా నడిపించాలని, అందుకోసం ఒక ప్రక్క బీసీ, ఎస్సి, ఎస్టీ లకు దక్కాల్సిన, రావలసిన సమస్త రాజ్యాంగ హక్కుల కోసం పోరాటం చేస్తూనే మరో ప్రక్క రాజ్యాధికారం కోసం యుద్ధం ప్రారంభించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇదే మనం చేయాల్సిన ధర్మం అని తెలంగాణలో పార్టీలకు అతీతంగా కుల సంఘాలు, ప్రజా సంఘాలు అందరూ ఒక భావజాలం కింద కలిపి ఐక్య కార్యాచరణ వేదిక రూపొందించాలని ఈ బీసీ, ఎస్సి, ఎస్టీ రైట్స్ రాజ్యాధికారన్ని సాధిద్దాం, మన ప్రజలను విముక్తి చేద్దాం, మన తెలంగాణలో మన రాజ్యాన్ని నిర్మిద్దాం అని నినాదం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నాయకులు సాగర్ చారి, మేధారి భూమేష్, జిల్లా డీఎస్పీ నాయకులు రమేష్, కిషన్, మహిపాల్, పోచయ్య పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు, ఆడపడుచులకు బట్టలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



పవిత్ర రంజాన్ మాసం పర్వదినంను పురస్కరించుకుని 124 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కార్యాలయం వద్ద కార్పొరేటర్ ఆధ్వర్యంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ తో కలిసి డివిజన్ లో ముస్లిం సోదరులకు, ఆడపడుచులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. డివిజన్ లో ఉన్న ముస్లిం సోదరులందరికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, మజర్ ఫారూఖ్, ఖలీమ్, బషీర్, నికత్ ఫాతిమా, జబీన్ తదితరులు పాల్గొన్నారు.

# "పది" చిట్టీల వ్యవహారంలో ఉపాధ్యాయ సంఘం నేత...!

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పదవ తరగతి పరీక్షలలో ఓ ప్రధాన ఉపాధ్యాయ సంఘం నేత వ్యవహారం అనుమానాస్పదంగా మారింది. బోధన్ మండలంలో పదవ తరగతి పరీక్ష కేంద్రం సమీపం నుంచి ఓ కాగితాన్నీ సదరు సంఘం నేత వాటర్ మెన్ తో పరీక్ష కేంద్రంలోనికి పంపడం పలు అనుమానాలు రేకెత్తిస్తుంది. ఈ విషయమై సదరు నేతను వివరణ కోరగా తన సబ్జెక్ట్ కు సంబంధించిన పరీక్ష జరుగుతుందని ఇన్విజిలేటర్లకు మజ్జిగ పంపిస్తున్నానని సమాధానం ఇచ్చాడు. ఈ వ్యవహారంపై ఉన్నత విద్యాశాఖ అధికారులు విచారణ జరపాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# ఏప్రిల్ 6న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజక వర్గం కూకట్ పల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో ఏప్రిల్ 6వ తేదీన శ్రీరామనవమి సందర్భంగా జరిగే శ్రీ సీతారామ చంద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవ కార్యక్రమం లో పాల్గొనవలసిందిగా కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దంపతులకు వారి జూబ్లీహిల్స్ నివాసం లో ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

ఆదివారం,
30-03-2025



## ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు..

### ఎమ్మెల్యే మాధవర కృష్ణారావు

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో మీరు అనుకున్న పనులు విజయవంతంగా పూర్తి కావాలని జీవితంలో ఎదురైన కష్టాలను ఎదురుకొని ధైర్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఉగాది పచ్చడిలో లాగే తీపి, పులుపు, చేదు, వగరులాగా జీవితం సమ్మిళితమైందని... కష్టాలు వచ్చాయని కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొనే మార్గం ఖచ్చితంగా ఉండే ఉంటుందని.. దానిని అన్వేషించి ముందుకు సాగాలని అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.

# హామీలు ఎగ్గొట్టే నైజం కాంగ్రెస్ డిఎన్ఏలోనే ఉంది

- గత ప్రభుత్వం మాటల గారడి చేసింది.. ఈ ప్రభుత్వం అంకెల గారడి చేస్తోంది
- బీఆర్ఎస్ చేసిన అప్పు 7 లక్షల కోట్లయితే... కాంగ్రెస్ రూ.1,60,000 కోట్లు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



ఇచ్చిన హామీలు ఎగ్గొట్టే నైజం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏ లోనే ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. ఇచ్చిన మాటపై నిలబడే తత్వం కాంగ్రెస్ డీఎన్ఏలోనే లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ చెత్తబుట్టలో వేశారని ఆరోపించారు. 'రాజీవ్ యువ వికాస్' పథకం పెద్ద మోసమని, గారడీ అంకెలతో మళ్లీ మోసం చేసిందన్నారు. రూ.3లక్షల 60 వేల కోట్ల బడ్జెట్లో రూ.60వేల కోట్లు కమిషన్ల రూపంలో మాయమవుతున్నాయని ఆరోపించారు. గృహజ్యోతి వెలుగులు లేవు, రైతు భరోసా పైసల్ లేవు, ఇందిరమ్మ ఇండ్లు, ఐదులక్షలు రాలే, ఇంటి జాగా జాడలేదు అని అన్నారు. చేయుత పింఛన్ పెరిగింది లేదు, యువ వికాసం - నయా మోసం అని ఎద్దేవా చేశారు . మహాలక్ష్మీ పథకం ప్రస్తావనే లేదు, పైసల్ ఎకౌంట్ల పడలేదు అని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బడ్జెట్ నిండా మోసాలు, గత ప్రభుత్వం గారడీ మాటలతో మోసం చేస్తే వీళు ్ళ గారడీ అంకెలతో మోసం చేస్తున్నారు అని తెలిపారు. రైతులు ఎదురుచూస్తున్నారు. 17 లక్షల మంది రైతులు రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్నారని, బడ్జెట్లో ఇందుకు సంబంధించిన ప్రస్తావన లేదన్నారు. 10లక్షల మంది పింఛన్ల కోసం ఎదురు చూస్తున్నారని గుర్తు చేశారు. విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ కుంటుపడిందని, ఆరోగ్యశాఖకు 8 శాతానికి బదులు 4 శాతం కేటాయించడంతో పేదలు వైద్యానికి దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. మహిళా స్వశక్తికరణ, మహాలక్ష్మి పథకం నిధులు ఎక్కడ..? మహిళలని కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం ఏమి చేసింది..? మహాలక్ష్మి పథకానికి గత బడ్జెట్లో ప్రస్తావన లేదు, తాజా బడ్జెట్లో కూడా ఈ పథకం పక్కకు పెట్టారు అని అన్నారు. అంబేద్కర్ అబయహస్త పథకం నిధులు ఎక్కడ..? కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో అంబేద్కర్ అభయహస్తం పేరిట దళితులతో పాటు గిరిజనులకు సైతం రూ.12 లక్షల ఆర్థికసాయాన్ని అందజేస్తామని ప్రకటించిందని, తాజాగా ప్రకటించిన బడ్జెట్ లో దాని ప్రస్తావనే లేదని చెప్పారు. ప్రభుత్వం పింఛన్ పెంపుకు నిధులు ఎక్కడ అని అన్నారు. చేయూత పథకం కింద కాంగ్రెస్ పార్టీ నాలుగు వేలకు పెన్షన్ పెంచుతామన్నారు. కాంగ్రెస్ పెంచే వాగ్దానాల ప్రకారం 27 వేల కోట్లు అవసరం కానీ 14,861 కోట్లు మాత్రమే కేటాయించింది అన్నారు, కొత్తగా 10 లక్షల పింఛన్దారులకు పెన్షన్ ఎలా అందిస్తారో చెప్పాలని అని తెలిపారు. ఇక ఫీజు రీయింబర్సమెంట్ నిధులు ఎక్కడ..? ఫీజు రీయింబర్సమెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది మేమె అని చెప్పుకొనే కాంగ్రెస్ పార్టీ బకాయిల తీర్చేందుకు నిధులు ఎక్కడ.. అని ప్రశ్నించారు. విద్యాభివృద్ధికి నిధులు ఎక్కడ? కాంగ్రెస్ 15% బడ్జెట్ విద్యకు కేటాయిస్తామని చెప్పింది కానీ కేవలం 6.7% మాత్రమే కేటాయించారు. రూ.45 ,000 కోట్లు ప్రామిస్ చేసినప్పటికీ రూ.6.7% అంటే రూ.20 ,000 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. విద్యాశాఖకు 15 నెలలు గడుస్తున్నా పూర్తి స్థాయి విద్యాశాఖ మంత్రి లేరని, కాంగ్రెస్ హామీ ప్రకారం 15 శాతం నిధులు లేవుఅని అన్నారు. రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ఫీజు రీయింబర్స్మెంట్ గురించి ప్రభుత్వం సమాధానం ఇవ్వాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాళం రాజు, మండల అధ్యక్షులు తారక్ వేణు, గడ్డం రాజు, ఆనందరావు, నాగరాజు, తాజా మాజీ కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, బట్టు రాఘవేందర్, కిషోర్ ఇప్పకాయల, శ్రీధర్ పంచరెడ్డి, ఇల్లెందుల ప్రభాకర్, సాయి వర్ధన్, ముత్యాలు, బీజేపీ నాయకులు పుట్ట వీరేందర్, చిన్న కారి నరేష్, మఠం పవన్, భాస్కర్, పవన్ ముందద, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## మంగల్ పహాడ్ లో మాజీ ఎంపీటీసీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మాజీ ఎంపీటీసీ వనజ నాగరాజ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఎడపల్లి మండలం మంగల్ పహాడ్ మాజిద్ వద్ద ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి వనజ నాగరాజు తోపాటు పలువురు గ్రామపెద్దలు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. మైనార్టీ సోదరులు, హిందూ సోదరులు,గ్రామ పెద్దలు కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.ముస్లిం మత పెద్దలు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉండాలని,అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో విలసిల్లాలని బిఆర్ ఎస్ పార్టీ మాజీ ఎంపిటిసి వనజ నాగరాజు ఆకాంక్షించారు. రంజాన్ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని,సోదరభావాన్ని పెంపొందిస్తాయని ఈసందర్భంగా పలువురు పెద్దలు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సాకలి అబ్బయ్య,గుప గంగాధర్, తెనుగు లక్ష్మణ్,ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ నగరంలోని సాయి నగర్ కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు నుడా చైర్మన్ కేశ వేణుకు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ ఆఫీస్ లో నుడా చైర్మన్ కేశ వేణును కాలనీ అధ్యక్షుడు రమణ స్వామి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అయితే సాయినగర్ రోడ్డు నం3లో డ్రైనేజీలు, రోడ్డు లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు మున్నా నాయక్, ప్రకాష్, ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సిబ్బందికి దర్బార్ నిర్వహించిన పోలీస్ కమీషనర్



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆధ్వర్యంలో పోలీసు శాఖ సిబ్బందికి దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్మ్డ్ రిజర్వ్ (మహిళలు, పురుషులు) సిబ్బందికి, హోమ్ గార్డ్స్, సిబ్బందికి గల సమస్యలు క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పరేడ్ కార్యాక్రమానికి పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సిబ్బందికి గల సమస్యలను తెలుసుకోవడానికి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దర్బార్ కార్యాక్రమం నిర్వహించగా అందులో సిబ్బందికి ఉన్న వారి సమస్యలు, సందేహాలు, బాగోగులు గూర్చి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సత్వర చర్యలకు ఉత్తర్వులు జారీ చేశారు. సిబ్బందికి ఎప్పుడు ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఒక్కరు మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని తెలియజేశారు. సమాజంలో పోలీసుకు మంచిపేరు తేవాలని అన్నారు. ఈ కార్యాక్రమంలో అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ సతీష్ (హోమ్ గార్డ్స్), తిరుపతి (అడ్మిన్), ఆర్.ఎస్. ఐలు శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, దేవి సింగ్ శేషారావు, దత్తు, ఆఫీస్ సూపర్డెంట్లు, శంకర్, బషీర్ అహ్మద్, వనజ రాణి, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు షకిల్ పాషా పాల్గొన్నారు.

## ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగాలకు ఎన్సిసి కేడెట్లు

### సిఎస్ఐ డిగ్రీ కాలేజ్ కు చెందిన నితిన్, సాయితేజ, గణేష్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఆర్మీ అగ్నివీర్ ఉద్యోగాలకు నిజామాబాద్ జిల్లాకు చెందిన ముగ్గురు ఎన్సిసి కేడెట్ లు ఎంపికయ్యారు. ఇందులో భాగంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల సి ఎస్ ఐ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడేట్స్ కే. నితిన్, పి. సాయితేజ బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. అదేవిధంగా కే. గణేష్ బి ఎ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు. అయితే ఇటీవల ప్రకటించిన ఆర్మీ అగ్నివీర్ ఫలితాలలో విజయం సాధించి ఎంపిక ఐనట్లు కళాశాల సి ఎస్ ఐ డిగ్రీ కాలేజ్ ఎన్సిసి అధికారి కెప్టెన్ ( ఏఎన్ఓ ) ఎం. రాజేశ్వర్ తెలిపారు. తమ కాలేజీకి చెందిన విద్యార్థులు అగ్నివీర్ ఆర్మీ ఉద్యోగాలకు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. భాగ్య రావు క్యాడేట్స్ ను అభినందించారు. ఈ క్యాడేట్స్ కు ఎన్సిసి వివిధ రంగాలలో తర్ఫీదు ఇప్పించి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించిన నిజామాబాద్ 12వ ఎన్సిసి తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విష్ణు పి నాయిర్ కు కళాశాల ఎన్సిసి అధికారి కెప్టెన్ ఎం. రాజేశ్వర్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## శనివారం అమావాస్య సందర్భంగా యాభై రెండు వేల 496 ఆదాయం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం జానకంపేట్ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఆలయం వద్ద గల ప్రసిద్ధ అష్టముఖి కోనేరులో శనివారం అమావాస్య సందర్భంగా వేలాదిగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈమేరకు సుమారు 20వేల పైచిలుకు భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి బారులుతీరారు. దీంతో సాయంత్రం 5గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఈసందర్భంగా ఆలయానికి హుండీ, దుకాణాల సముదాయల ద్వారా యాభై రెండు వేల 496రూపాయల ఆదాయం చేకూరిందని దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కమల, ఈవో నాయకం రాములు వెల్లడించారు. ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, గ్రామస్తులు, పోలీస్, ఆలయ సిబ్బంది సమక్షంలో శనివారం రాత్రి హుండీ లెక్కింపు చేపట్టగా హుండీలో భక్తులు వేసిన విరాళాలు 52,496 రూపాయలు వచ్చాయని వారు తెలిపారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

### కాంగ్రెస్ నేత ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు ఎం. యుగంధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రజానీకానికి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు, అభిమానులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఉగాది పండగ, తెలుగు ప్రజల నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభంలో ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని, దినదినం అభివృధి చెందుతూ మంచి మార్గములో నడుచుకుంటూ పది మందికి ఉపయోగ పడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపును ఇచ్చారు. ఉగాది పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి మరింత ముందుకు దూసుకు పోయేందుకు కార్యక్రమాలను సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థలు పరిష్కరించాలని మున్సిపల్ కార్యాలయంలో ధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో వార్డులలో ఉన్న స్థానిక సమస్యలపై మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి బి. సుజాత మాట్లాడుతూ ప్రధానంగా నాగారం ప్రాంతంలో నీటి ఎద్దడి సమస్యలను పరిష్కరించాలని, టైలర్స్ కాలనీలో బహుజన కాలనీలో మంచినీరు, మురికి కాలువలు, సిసి రోడ్లను నిర్మించాలని, స్తంభాలు వీధిలైట్లు కేటాయించాలని, నాగారం 80 క్వార్టర్స్ లో దాదాపు 15 సంవత్సరాలగా అధికారులతో మొరపెట్టుకున్న స్మశాన వాటికకు ఇప్పటివరకు నిధులు కేటాయించలేదన్నారు. స్మశాన వాటిక నిర్మాణ పనులు చేపట్టలేదు కాబట్టి ఇప్పటికైనా స్మశాన వాటిక పనులు ప్రారంభించాలని, ఎవరైనా మృతి చెందినప్పుడు అంత్యక్రియలకు వెళ్లిన వాళ్ళు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నదన్నారు. అలాగే దొడ్డి కొమురయ్య నగర్ కు సంబంధించి తాగునీరు సమస్యను మురికి కాలువల సమస్యతో పాటు ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని, ఆ ప్రాంతంలో ఉంటున్న మహిళలు ఇంటి నిర్మాణం లేక, మరుగుదొడ్ల సౌకర్యం లేక గుట్ట ప్రాంతాలకు మరుగుదొడ్లకు వెళ్లడం వలన మహిళలపై దాడులు జరుగుతున్నాయన్నారు. అలాగే పాముకాటుకు, తేలుకాటుకు గురవుతున్నారని, ఏ ప్రాంతాల్లో స్థానిక సమస్యలు తీవ్రంగా ఉన్నాయో వాటిపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. లేదంటే రానున్న కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని సిపిఎం నగర కార్యదర్శి బి. సుజాత హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, నగర కార్యవర్గ సభ్యులు కటారి రాములు, నగర కమిటీ సభ్యులు అనిత, అనసూయ, స్థానికులు రజియా, రేష్మ, జై శ్రీ, సంగీత, జ్యోతి, సునిత, లలిత, విమల భాయ్, సంపత, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ ఎన్నికల సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారి గడ్డ షాదిఖానా లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమన్వయ కర్త పబ్బు రాజు గౌడ్ పాల్గొన్నారు. ముస్లిం సోదరులు అత్యంత పవిత్రంగా రంజాన్ మాసంలో నెల రోజులుగా ఉపవాసాలతో ఉంటూ నిర్వహించిన ఇఫ్తార్ విందు ఘనంగా ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ హరిక్రిష్ణ, చౌటుప్పల్ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహా గౌడ్, మాజీ కౌన్సిలర్స్ బాబా షరీఫ్, షాదిఖానా చైర్మన్ కరీమ్, కొయ్యడ సైదులు,కామిశెట్టి భాస్కర్, రామాలయ గుడి చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, మోగుదాల రమేష్ గౌడ్, అన్నుబాయ్,ఖలీల్, ఏజాస్, తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
30-03-2025



# శాంతి భద్రతలను విఘాతం కలిగించే రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా

- ప్రతి రౌడీ షీటర్ల పై సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఏర్పాటు
- ప్రజా జీవనాన్ని విఘాతం కలిగించే విధంగా వ్యవహారించే రౌడీషీటర్లపై చర్యలు తప్పవు?
- నేర జీవితాన్ని వదిలి సత్ ప్రవర్తన కలిగిన రౌడీ షీటర్ల షీట్ల తొలగింపుకు చర్యలు
- రాచకొండ భువనగిరి ఏసిపి కంకణాల రాహుల్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రయత్నించే రౌడీషీటర్ల పై కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని రాచ కొండ యాదాద్రి భువనగిరి అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కంకణాల రాహుల్ రెడ్డి హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా టౌన్ పోలీస్ స్టేషన్లో వానికి టౌన్ భువనగిరి రూరల్ బీబీనగర్ బొమ్మలరామారం భువనగిరి టౌన్ ఎస్ఐలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇప్పటికే గుర్తించబడ్డ 78 మంది యాక్టివ్ రౌడీ షీటర్ ల తోపాటు, 53 మంది రౌడీషీటర్ల తో షీటర్ల మేళ నిర్వహిం చడమే గాక. వారితో ముఖాముఖి కౌన్సిలింగ్ నిర్వహించారు. వీరందరూ ప్రజల జీవనాన్ని విఘాతం కలిగించే విధంగా వ్యవహరించే వారిని గుర్తించేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏసిపి కంకణాల రాహుల్ రెడ్డి వివరించారు. భువనగిరి డివిజన్ వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రౌడీషీటర్ల వివరాలు, వారి చిరునామాలు, ప్రస్తుతం వారు నివసించే ప్రదేశాలు, వాడి వివరాలను ఏసీపీ స్వయాన రికార్డులను పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులలో వారి ఫోటోలను గుర్తుపట్టే విధంగా ఆన్లైన్లో వారి వివరాలను ఉంచాలని ప్రతి పోలీసు అధికారి కలిగి ఉన్న ఫోన్లలో భద్రపరుచుకోవాలని ఏసీపి అధికారులతో కోరారు. రౌడీ షీటర్లు, వారి గత చరిత్రను మరిచిపోయి సత్ ప్రవర్తనతో మెలిగిన వారికి గుర్తించి వారిపై నమోదైన రౌడీషీట్ లను తొలగించేందుకు తాను ప్రయత్నం చేస్తానని వారితో తెలిపారు. రాబోవు పర్వదినాల సందర్భంగా, భవిష్యత్తులో జరగబోవు లోకల్ బాడీ ఎన్నికల సందర్భంగా గుర్తించబడ్డ రౌడీషీటర్ల పై, వారి కదిలికల పై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, వారు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడ్డ వారిని క్షమించేది లేదని ఆయన హెచ్చరించారు. వారిపై ఫిర్యాదులు నామోదైతే పిడి చట్టం కింద చర్యలు చేపట్టడం జరుగుతుందని షీటర్లకు హితవు పలికారు. అంతేగాక డ్రగ్ పెడ్లర్లు, అనుమానిత వ్యక్తులు, వ్యవహరిస్తున్న తీరుపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని భువనగిరి ఎసిపి కంకణాల రాహుల్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో భువనగిరి టౌన్ సిఐ కే సురేష్ కుమార్,భువనగిరి రూరల్ సీఐ (ఎస్ హెచ్ ఓ) వి సంతోష్ కుమార్, ఐఎస్ఎస్ పి, బీబీనగర్ పిఎస్ఎస్హెచ్ఓఎం ప్రభాకర్ రెడ్డి, బొమ్మలరామారాం, ఎస్ హెచ్ఓ శ్రీశైలం, ఎస్ఐపి టౌన్ ఎస్ఐలు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన శివరాజ్ గౌడ్

**ఆకుతోటబావి తండాలో అగ్నిప్రమాదానికి గురైన రాకేష్ కుటుంబానికి పది వేలు**

**కాండ్లకుంటలో ఇటీవల మృతి చెందిన ఉపేందర్ కుటుంబానికి**

**రూ.10 వేల ఆర్థిక సహాయం**





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి నియోజకవర్గ పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివారాజ్ గౌడ్, పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఫౌండేషన్ ద్వారా ఆకు తోటబావి తండా,కండ్ల కుంటతండాలలో ఇటీవల ప్రమాదాలకు గురై మృతి చెందిన ప్రతి కుటుంబానికి పదివేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం శనివారం అందించారు. ఉగాది పర్వదిన పండుగ నిరుపేద గిరిజన కుటుంబాలకు ఆర్థిక సాహాయం చేసి ఆదుకోవడం హర్షినియమని ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తపరిస్తున్నారు. పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రజలకు వారి అవసరాలు మేర ఆదుకోవడం జరుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ వివరించారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఆకుతోటబావితండా గ్రామానికి చెందిన కెతావత్ పాండు బుజ్జిమ్మ దంపతుల చిన్న కుమారుడు రాకేష్ అగ్ని ప్రమాదంలో గాయాలు కావడంతో అతని కుటుంబం కాక వికలమైందని, వారికి ఆర్థికంగా ఆదుకోవడానికి రూ. 10వేల ఆర్థిక సాయాన్ని అందించా మన్నారు. రోడ్డు ప్రమాదంలో కాండ్లకుంట తండాకు చెందిన గుగులోతు లింగ్య కుమారుడు గుగులోతు ఉపేందర్ మృతి చెందారన్నారు. రూ. 10వేల ఆర్థిక సహాయం అందించి మనోధైర్యం కల్పించామని శివరాజ్ గౌడ్ వివరించారు. ఈకార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు కెతావత్ ఉమ్లా నాయక్, గుగులోతు తిరుపతి నాయక్, గుగులోతు లచ్చిరాం నాయక్, మెగావత్ హన్మ, నరసింహ, బానోతు రామ చందర్, ధరావత్ మంగ్త, గుండాల సత్యనారాయణ, బిచ్చ, బాలు, లాలు, వెంకటయ్య, నరసింహ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఉగాది పర్వదినం శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అన్నీ శుభాలు జరగాలని, ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆకాక్షించారు. షడ్రుచుల సమ్మేళనమయిన ఉగాది పచ్చడి మన సంస్కృతీ, సంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు ఆహారపు అలవాట్లకు అద్దం పడుతుంది అన్నారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో ప్రతీ ఒక్కరి జీవితం కొత్త ఆశలు, ఆశయాలు, ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ, ప్రజలందరికి శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణను ఆదర్శంగా తీర్చిదిద్దడమే ప్రజాప్రభుత్వం లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకనుగుణంగా పనిచేస్తుందని, భవిష్యత్యులో పేద ప్రజలందరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.

# మావోయిస్టులు మృతి

(మొదటి పేజీ తరువాయి)..

రాయ్ పూర్ : ఇటీవలి కాలంలో మావోయిస్టులకు వరుసగా ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో శనివారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 17 మంది మావోయిస్టులు చనిపోయారు. మావోయిస్టుల కోసం గాలింపు జరుపుతుండగా సుక్మా పోలీస్ స్టేషన్ పరిధిలోని కెర్లాపాల్ ప్రాంతంలో వారు తారసపడ్డారనీ, ఈ సందర్భంగా ఎదురు కాల్పులు జరిగాయని బస్తర్ ఐజీ పి.సుందర్‌రాజ్ తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డులు (డీఆర్‌జీ), కేంద్ర రిజర్వ్ పోలీస్ దళం (సీఆర్‌పీఎఫ్) సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయని ఆయన చెప్పారు. 'ఎన్‌కౌంటర్‌లో 17 మంది మావోయిస్టులు చనిపోయారు. నలుగురు జవాన్లకు స్వల్పంగా గాయాలయ్యాయి' అని అన్నారు. మావోయిస్టుల ఏరివేతలో భద్రతా దళాలు సాధిస్తున్న విజయాలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రశంసించారు. "నక్సలిజంపై మరో దాడి జరిగింది. మన భద్రతా దళాలు మావోయిస్టులను మట్టు పెట్టాయి. సుక్మా ఆపరేషన్‌లో పెద్ద ఎత్తున ఆటోమేటిక్ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ప్రధాని మోడీ నాయకత్వంలో 2026 మార్చి 31 లోగా నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మేము కృతనిశ్చయంతో ఉన్నాం" అని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆయుధాలు, హింసతో ఎలాంటి మార్పునూ తీసుకురాలేరనీ, కేవలం శాంతి, అభివృద్ధి మాత్రమే దానిని సాధిస్తాయని ఆయన తెలిపారు. దట్టమైన అటవీ ప్రాంతంలో కొందరు మావోయిస్టులు సంచరిస్తున్నారని సమాచారం అందడంతో భద్రతా దళాలు శుక్రవారం రాత్రే అక్కడికి బయలు దేరాయనీ, శనివారం ఉదయం కాల్పులు మొదలయ్యాయని ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ఓ అధికారి తెలిపారు. ఎన్‌కౌంటర్ అనంతరం భద్రతా దళాలు అటవీ ప్రాంతంలో గాలింపు కొనసాగిస్తున్నాయి. మరి కొందరు మావోయిస్టులు కూడా ఆ ప్రాంతంలో దాక్కొని ఉండవచ్చునని అనుమానిస్తున్నాయి. మావోయిస్టుల ప్రభావం అధికంగా ఉన్న బస్తర్ డివిజన్‌లోనే సుక్మా జిల్లా ఉంది. ఇటీవలి కాలంలో అక్కడ భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పుల ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో ఈ జోన్‌ను అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా అధికారులు గుర్తించారు. నక్సలిజంను నిర్మూలిస్తామని అమిత్ షా పదే పదే చేస్తున్న ప్రకటనల నేపథ్యంలో ఈ ఎన్‌కౌంటర్లు చోటుచేసుకోవడం గమనార్హం. వారం రోజుల క్రితం ఆయన పార్లమెంటులో కూడా ఇదే విషయాన్ని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో మావోయిస్టుల హింస 53 శాతం తగ్గిందని అమిత్ షా తెలిపారు.

# మయన్మార్‌లో భూవిలయంలో 1600 మృతులు

(మొదటి పేజీ తరువాయి)..

ప్రధాన కేంద్రం మాండలేకు దూరంలో లేదు. ఆతరువాత 6.4 తీవ్రతతో భూకంపంతో సహా పలు భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. అనేక ప్రాంతాల్లో భవనాలు నేలమట్టం అయ్యాయి. రోడ్లు దెబ్బ తిన్నాయి. వంతెనలు కూలిపోయాయి. ఒక డ్యామ్ పేలిపోయింది. రాజధాని నేపిదాలో దెబ్బ తిన్న రోడ్ల మరమ్మతు పనుల్లో సిబ్బంది శనివారం నిమగ్నమయ్యారు. నగరంలో అధిక భాగంలో విద్యుత్, ఫోన్, ఇంటర్నెట్ సర్వీసులు ఇంకా పునరుద్ధరణ కాలేదు. భూకంపం అనేక భవనాలను నేలమట్టం చేసింది. వాటిలో ప్రభుత్వ ఉద్యోగుల నివసిస్తున్న పలు ఇళ్లు కూడా ఉన్నాయి. అయితే, నగరంలో ఒక సెక్షన్‌ను అధికారులు శనివారం ఇతరులకు అందుబాటులో లేకుండా చేశారు.

థాయిలాండ్‌లో మరింత నష్టం : పొరుగున ఉన్న థాయిలాండ్‌లో భూకంపం సుమారు కోటి 70 లక్షల జనాభా గల గ్రేటర్ బ్యాంకాక్ ప్రాంతాన్ని, దేశంలోని ఇతర ప్రాంతాలను కుదిపివేసింది. ఇంత వరకు ఆరు మృతదేహాలు లభ్యమయ్యాయని, 26 మంది గాయపడ్డారని, 47 మంది జాడ ఇంకా తెలియరాలేదని, వారిలో చాలా మంది రాజధానిలోని పాపులర్ చతుచాక్ మార్కెట్ సమీపంలోని ఒక నిర్మాణ ప్రదేశం నుంచి గల్లంతయ్యారని బ్యాంకాక్ నగర అధికారులు వెల్లడించారు. టన్నుల కొద్దీ శిథిలాల తరలింపు కోసం శనివారం మరిన్ని భారీ యంత్రాలను తీసుకువచ్చారు. అయితే జాడ తెలియకుండాపోయినవారిపై కుటుంబ సభ్యులు, మిత్రుల్లో ఆశలు సన్నగిల్లుతున్నాయి. 'వారు బతికి బయటపడాలని ప్రార్థిస్తున్నాను.

# రిజర్వేషన్ల పెంపును ఆమోదించకపోతే కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగబోనివ్వం

- కోర్టుకు వెళ్తారో... ఢిల్లీ వెళ్లి మోడీ కాళ్లు పట్టుకుంటారో మాకు సంబంధం లేదు
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ముఖ్యమంత్రి అమలు చేయాల్సిందే
- బీసీ బిల్లుల ఆమోదానికి కేంద్రంపై కాంగ్రెస్, బీజేపీలు ఒత్తిడి తేవాలి
- గ్రామాల వారీగా కులాల వారీగా బీసీ జనాభా వివరాలు బయటపెట్టాలి
- బీసీల జనాభాను తగ్గించి ఓసీల జనాభాను పెంచిన కాంగ్రెస్ సర్కార్
- ఇచ్చిన మాట ప్రకారం ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- కామారెడ్డి బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకపోతే కాంగ్రెస్, బిజెపి నాయకులను గ్రామాల్లో తిరగనివ్వబోమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ ఎక్కడైతే చేసిందో... అదే కామారెడ్డి వేదికగా డిక్లరేషన్ చేస్తున్నాం... మాట తప్పితే కాంగ్రెస్, బీజేపీ నాయకులను గ్రామాల్లో తిరగనివ్వం. అవసరమైతే మేము కూడా ఢిల్లీ వస్తాం. బిజెపి పై పోరాటం చేస్తాం కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం తప్పించుకునే ప్రయత్నం చేయవద్దని సూచించారు. శనివారం తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో నిర్వహించిన బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీసీ బిల్లులు అసెంబ్లీ ఆమోదించిన తర్వాత చోటే భాయ్... బడే భాయ్ కి అప్పగించారన్నారు. కోర్టులకు వెళ్తారా... లేదా ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీ కాళ్ల మీద పడతారా మాకు సంబంధం లేదు కానీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాల్సిందేనని, అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు కానీ ఇప్పటివరకు ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఇవ్వలేదన్నారు. తెలంగాణలో కంటే ఎక్కువ ఢిల్లీలోనే ఉండే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రధానమంత్రి అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు..? బీసీల విషయం వచ్చేసరికి ప్రధాని అపాయింట్మెంట్ ఎందుకు దొరకడం లేదు..? అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్ల తరహాలో తెలంగాణలో కూడా అమలు చేయడానికి ప్రధాని మోదీ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ. 4,500 కోట్లు ఖర్చు చేసి 2011లో నిర్వహించిన కులగలను నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటే కాంగ్రెస్ వద్ద సమాధానం లేదని, రూ. 4500 కోట్లు గంగలో పోశారు కానీ లెక్కలు అయితే బయటకు ఇవ్వలేదనీ విమర్శించారు. కులగణన చెయ్యబోమని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసి బీసీలను వంచించిందనీ, తెలంగాణ చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లులను తక్షణమే పార్లమెంటు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీ బిల్లులను ఆమోదించడానికి తెలంగాణ బిజెపి ఎంపీ లు పార్లమెంటులో గళమెత్తాలని సూచించారు. రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ రాష్ట్ర చట్టసభలు పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటన చేయాలని, ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని సూచించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని, కానీ కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని విమర్శించారు. గ్రామాల వారీగా కులాల వారీగా జనాభా లెక్కలు బయటపెట్టాలని, డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్ లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ తమ పోరాటం వల్ల దిగొచ్చిన ప్రభుత్వం విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ వేర్వేరు చట్టాలు చేసిందని తెలిపారు. సాధించిన విజయమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తీసుకొచ్చిన నేపథ్యంలో తెలంగాణ లో రిజర్వేషన్లు 54 శాతం అమలవుతున్నాయని, అంటే సుప్రీం కోర్టు విధించిన 50 శాతం పరిమితి మించిన రీత్యా కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేశామని వివరించారు. కాగా, పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీల కోసం రూ లక్షా 55 వేల కోట్లకుపైగా ఖర్చు చేశామని గుర్తు చేశారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని, కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ నాయకత్వం బలపడడానికి ఐదుగురిని రాజ్యసభకు, 8 మందికి ఎమ్మెల్సీ,58 మందికి కార్పొరేషన్ చైర్మన్ల పదవిని ఇచ్చామని, బీఆర్ఎస్ పార్టీ బీసీలకు పెద్దపీట వేసిందని స్పష్టం చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ వీసీ పదవి ఎప్పుడూ బీసీ బిడ్డలకు దక్కలేదని, మొట్టమొదటి సారి రవీందర్ యాదవ్ ను కేసీఆర్ వీసీ చేశారని, అడ్వొకేట్ జనరల్ గా బీసీ బిడ్డ అయిన ప్రసాద్ ను నియమించిన ఘనత కేసీఆర్ దని ఎమ్మెల్సీ కవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, టీఎస్పీఎస్సీ మాజీ సభ్యురాలు సుమిత్రనంద్, మాజీ జెడ్పిటిసి, బాజిరెడ్డి జగన్, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ మోహన్, మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రావు, యునైటెడ్ పూలే ఫ్రంట్ కో కన్వీనర్ బొల్ల శివ ప్రసాద్, జాగృతి నాయకులు నవీన్ ఆచారి, శ్రీధర్ రావు, సంపత్ గౌడ్, నరాల సుధాకర్, చింత మహేష్, యునైటెడ్ ఫుల్ ఫ్రంట్ నాయకులు అలకుంటల హరి, కొట్టాల యాదగిరి, ఎత్తరి మారయ్య, గోపు సదనందు, విజేందర్ సాగర్, రాచమల్ల బాలకృష్ణ, డి. కుమారస్వామి, సాల్వాచారి, డి. నరేష్ కుమార్, గురం శ్రవణ్, అశోక్ యాదవ్, లింగం శాలి వాహన, పుష్ప చారి, మధు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాబందుల పాలన

(మొదటి పేజీ తరువాయి)..

మీడియాలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 15, 16 తేదీల్లోనే 15 అక్రమ కేసులు బనాయించారని తెలిపారు. సైబర్ నేరస్తుల నుంచి ప్రజలను రక్షించేందుకు కేసీఆర్ ఏర్పాటుచేసిన సైబర్ సెక్యూరిటీని సీఎం తన రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. ఐటీ యాక్ట్‌కు విరుద్ధంగా ఎఫ్ఐఆర్‌లు నమోదవుతున్నాయని, రీ ట్వీట్ చేసినా, వాట్సాప్‌లో స్టేటస్ పెట్టుకున్నా వదలడంలేదని తెలిపారు. గొర్రెల స్కాంలో కొడంగల్‌కు చెందిన ఓ అధికారిని అకారణంగా జైల్లో పెట్టిన పోలీసులు.. హరీశ్‌రావుపై పెట్రోల్ పోసి చంపుతానన్న కాంగ్రెస్ నేతపై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో శనివారం బీఆర్ఎస్ నేతలు గెల్లు శ్రీనివాస్, బమ్మెర రామ్మూర్తి, అభిలాష్ రంగినేని, సైదులుతో కలిసి ప్రవీణ్ విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్న రాహుల్‌గాంధీ, రాజ్యాంగ పరిహాసానికి పాల్పడుతున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిని ఎందుకు విస్మరిస్తున్నారని ప్రశ్నించారు.

# పార్లమెంట్‌లో చర్చలను అడ్డుకుంటున్న కేంద్రం

**ప్రియాంక గాంధీ ఆరోపణ**

వయనాడ్ (కేరళ) : కేంద్రం పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను కించపరుస్తున్నదని, సరైన చర్చలను అడ్డుకుంటున్నదని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా శనివారం ఆరోపించారు. ప్రియాంక గాంధీ వయనాడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ, ఏవిధంగానైనా చర్చలను నివారించడమే కేంద్ర ప్రభుత్వ దృక్పథం అని, అందుకు అది వివిధ వ్యూహాలు అనుసరిస్తోందని విమర్శించారు. 'గత కొన్ని పార్లమెంట్ సెషన్లలో నేను గమనించిన వారి విధానం ఏమిటంటే ప్రతిపక్ష నిరసన వ్యక్తం చేయబోతున్నదని వారు భావించిన ఏదైనా అంశాన్ని రేకెత్తించడం ద్వారా, ప్రతిపక్ష నాయకుడని మాట్లాడినివ్వకపోవడం ద్వారా ఏవిధంగానైనా చర్చలను నిరోధించడం' అని ఆమె ఆరోపించారు. పార్లమెంట్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియ సమర్థంగా పని చేయకుండా కేంద్రర అడ్డుకుంటున్నదని కూడా ప్రియాంక ఆరోపించారు. ఎంపిలు అటువంటిదిచూడవలసి రావడం 'అత్యంత శోచనీయం' అని ఆమె వ్యాఖ్యానించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999